


16లో...

# బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకుంటాం

ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని అంగీకరించం


పార్టీ బలోపేతానికి సంగతన్ సృజన్ అభియాన్

అధ్యక్షుల ఎంపికకు అభిప్రాయ సేకరణ

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 16, అక్టోబర్ 2025 | 16 పేజీలు




2 లో..

# డెయిరీకి.. తాళాలేనా?

రోజురోజుకు ఉధృతం అవుతున్న పాడి రైతుల ఆందోళనలు

విపక్షాల నుంచి ఎదురవుతున్న వ్యతిరేకత

గుట్ట పుణ్యక్షేత్రానికి ఆగిపోయిన నెయ్యి సరఫరా

కోట్లలో స్కాములు.. కొరవడిన పర్యవేక్షణ

కూపి లాగుతున్న విజిలెన్స్ శాఖ

రంగంలోకి దిగిన కోఆపరేటివ్ రాష్ట్ర కమిషనర్

ఆదరణ కోల్పోతున్న నార్మక్స్

ప్రభుత్వం నుంచి కరువైన చేయూత

రోడ్డున పడనున్న కార్మికులు

పీక లోతు కష్టాల్లో మదర్ డెయిరీ

## పవర్ ఉన్నా.. దక్కని పరువు

భువనగిరి, ప్రభాతవార్త

రాష్ట్రంలోపాల పరిశ్రమలో ఒకప్పుడు గర్వకారణంగా నిలిచిన మదర్ డెయిరీ ఇప్పుడు ఆందోళనల, అవకతవకల, ఆర్థిక కష్టాల చక్రంలో చిక్కుకుంది. పవర్ ఉన్నా,.పరువు లేని డెయిరీనని రైతులు, ఉద్యోగులు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. రోజురోజుకూ ఉధృతమవుతున్న పాడి రైతుల ఆందోళనలు, బిల్లుల చెల్లింపుల నిలిపివేత, కాంట్రాక్టుల సమస్యలు ,ఇవన్నీ కలసి డెయిరీ భవిష్యత్తుపై ముసురు మేఘాలు కమ్ముతున్నాయి. మదర్ డెయిరీ పరిపాలన వ్యవస్థలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రభుత్వ పెద్దలు డెయిరీ ఎన్నికల ముందు అనేక హామీల వర్షం కురిపించింది. ఏడాది గడిచిపోతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడమే కాకుండా మదర్ డెయిరీ నుంచి ప్రభుత్వ రంగ సంస్థలకు సరఫరా జరిగే పాలు, నెయ్యి ఇతర



12వ పేజీలో..

ఆలేరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త

గత ప్రభుత్వం చేసిన అప్పును ఈ ప్రభుత్వం తీరుస్తుందని రోడ్లు భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లు అన్నారు. బుధవారం ఆలేరు మండలంలోని మార్కెట్ యార్డులో ఎఫ్ పి ఓ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు

# గత ప్రభుత్వం చేసిన అప్పును ఈ ప్రభుత్వం తీరుస్తుంది



16వ పేజీలో..


అన్నీ తానై కాలి నడకన సమస్యలు తెలుసుకుని

## సమస్యల పరిష్కారానికి కృషి

కాలినడకన మండల కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

వార్త కథనానికి స్పందన


బొమ్మలరామారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



12వ పేజీలో..

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

అత్యాచార కేసులో నిందితుడికి 7ఏళ్ల జైలు శిక్ష



# ఆశలపై నీళ్లు చల్లిన.. అధిష్ఠానం

## రెండవసారి అధ్యక్ష పదవికి ఛాన్స్ లేదు

కొత్త ముఖాలకు అవకాశం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా నాయకులకు ప్రాధాన్యత

కొనసాగుతున్న అభిప్రాయాల సేకరణ

ఈనెల 20 వరకు దరఖాస్తుల స్వీకరణ

కొత్త నిబంధనలు విధించిన ఏఐసీసీ

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎన్నికకు అభిప్రాయ సేకరణ ప్రారంభమైంది. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ నియమించిన ఎఐసిసి పరిశీలకులు అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధ్యక్షుల ఎన్నికకు కొత్త నిబంధనలను విధించింది. దీంతో అధ్యక్ష పదవులపై ఆశలు పెట్టుకున్న వారిపై నీళ్లు చల్లినట్లు అయ్యింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో ఏఐసీసీ పరిశీలకులు అభిప్రాయ సేకరణ చేస్తున్నారు.

సూర్యాపేట, నకిరేకల్లో నియోజకవర్గాల స్థాయి సమావేశాలు నిర్వహించి అభిప్రాయ సేకరణ చేశారు. సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఏఐసీసీ పరిశీలకులు శరత్ రౌత్, పిసిసి సమన్వయకులుగా రంగనాథ్, సూర్యాపేట, భువనగిరి డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, అండెం సంజీవరెడ్డి లు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈనెల 16 నుంచి ప్రారంభం కానుంది. ఈనెల 20 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆశావాహులు దరఖాస్తులను అందజేసేందుకు ముందుకొస్తున్నారు. అభిప్రాయాల సేకరణకు నియోజకవర్గాల స్థాయి

## ఆశలపై నీళ్లు చల్లిన అధిష్టానం

(మొదటి పేజీ తరువాయి..)

సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు ఈసారి అధ్యక్ష పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా నాయకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈసారి ఏఐసీసీ విధించిన నిబంధనల ప్రకారం ఒకసారి డిసిసి అధ్యక్షుడిగా పనిచేసిన వారికి రెండవసారి ఇవ్వవద్దని పేర్కొన్నారు. దీంతో వరుసగా రెండవసారి అధ్యక్ష పదవి తగ్గటం కష్టమే. ఆశావాహులు ఆశలు వదులుకుంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఐదు సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో పనిచేసిన వారికి అధ్యక్ష పదవి ఇవ్వనున్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులకు దగ్గర బంధువులు అయితే అవకాశం ఉండదు. బలహీన వర్గాలకు, మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. నల్లగొండ జిల్లాలో ఏఐసీసీ పరిశీలకునిగా బిశ్వరాజ్ మహంతి, పిసిసి సమన్వయకులుగా దూడెం వెంకటరమణ, ఎమ్మెల్సీ శంకర్ నాయకుల ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహిస్తూ అభిప్రాయాలను సేకరిస్తున్నారు. జిల్లాలకు వచ్చిన ఏఐసీసీ పరిశీలకులతో జాగ్రత్తగా ప్రవర్తించాలి. పరిశీలకులతో వ్యక్తిగత సంభాషణలు ప్రైవేటు సమావేశాలు నిర్వహించవద్దు. అభిప్రాయ సేకరణ సమావేశాలను నాయకుల గృహాల్లో, సొంత కార్యాలయాల్లో నిర్వహించటానికి వీల్లేదు. అదేవిధంగా ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓట్ చోరీ క్యాంపెయిన్ను విస్తృతం చేయాలని ప్రతి గ్రామంలో కనీసం వంద మందితో సంతకాలను చేయించి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి పంపాలని అధిష్టానం ఆదేశించింది. ప్రస్తుతము అధ్యక్షులుగా పనిచేస్తున్న వారికి రాష్ట్ర కమిటీ లో, ఏఐసీసీ కమిటీలలో అవకాశాలను కల్పించే విషయాన్ని పార్టీ అధిష్టానం పరిశీలిస్తుంది. వారి సేవలను పార్టీకి వినియోగించేలా చూస్తుంది. రెండవసారి అధ్యక్ష పదవి ఇవ్వనంతమాత్రాన నిరుత్సాహపడకుండా మరో విధంగా వారి సేవలను పార్టీ వినియోగించుకొని వారిలో రెట్టింపు ఉత్సాహాన్ని కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తుంది. ఇప్పటికే కొందరికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల పదవులను ఇచ్చారు. మరికొందరికి పలు కార్పొరేషన్ చైర్మన్ పదవులను అప్పగించారు. కొందరికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని వదులుకోకుండా సరైన ప్రాధాన్యత కల్పించేలా పార్టీ అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల పదవులను ఎక్కువ శాతం యువతకు కేటాయించేలా పార్టీ అధిష్టానం నిర్ణయించింది. దరఖాస్తుల స్వీకరణ ఈనెల 20న ముగియగానే ఒక్కొక్క జిల్లా నుండి ఆరుగురు పేర్లను పరిశీలకులు ఏఐసీసీకి పంపనున్నారు. ఆ తర్వాత ఏఐసిసి అన్ని కోణాల్లో పరిశీలించి అధ్యక్షుల పేర్లను ఖరారు చేసి ప్రకటించనుంది.

## డెయిరీకి తాళాలే నా..

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్పత్తులను పూర్తిగా రద్దు చేయడంతో మరింత ఆర్థిక సంక్షేమములో చిక్కుకుంది. గత ప్రభుత్వ హయాంలో కూడా యాదాద్రి భువనగిరి జిల్లాలోని తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి పుణ్యక్షేత్రానికి కోట్లాది రూపాయల విలువ చేసి నెయ్యిని సరఫరా చేసేది. దీంతో మదర్ డైరీ ఆర్థిక పరిస్థితికి కొంత చేయూత లభించేది. ఇటీవల మదర్ డైరీ నుంచి ప్రభుత్వ రంగ సంస్థలకు సరఫరా చేసే ఉత్పత్తులన్నీ రద్దు చేస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయడంతో మూలియన్ నక్కపై తాటిపండు పడ్డ చందనంగా డెయిరీ పరిస్థితి తయారు అయింది. రోజురోజుకు రంగారెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని పాడి రైతులు నెలల తరబడి నిలిచిపోయిన పాల బిల్లుల చెల్లించాలని సాక్షాత్తు పాల శీతలీకరణ కేంద్రానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. అయినా ప్రభుత్వం నుంచి చేయూత కరవడంతో విపక్షాలు అధికార పక్షం తీరుపై విమర్శలను ఎక్కువేడుతూ రాజకీయ దాడి చేసేందుకు సమాయత్తమవుతున్నారు .రోజురోజుకు మదర్ డైయిరీ పరిస్థితి అనేక మలుపులు తిరుగుతుంది.

### పాడి రైతుల పోరాటం ఉధృతం...

పాలు సరఫరా చేసిన రైతులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యమవడంతో జిల్లాలోని పలు మండలాల్లో రైతులు ఆందోళనలు ప్రారంభించారు.మేము పశువులకి మేత కొనలేకపోతున్నాం. ఇచ్చిన అప్పులు తీర్చాలని బ్యాంకు నుంచి ఒత్తిళ్లు ,మదర్ డెయిరీ నుంచి ఏడు బిల్లులు చెల్లించాల్సి ఉందని, తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దిక్కు తోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడాల్సిన దుస్థితి నెలకొన్నదని పలువురు పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 20142015 వరకుడెయిరీ లాభాల్లో నడించిందన్నారు. ఆ తర్వాత ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించక నష్టాల వైపు మళ్లింది. నకిరేకల్, చిట్యాల, చండూరు తదితర ప్రాంతాల్లోనిడెయిరీకి చెందిన స్థిర ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి గతంలోమదర్ డెయిరీ అప్పులు పొందింది. ప్రస్తుతం డెయిరీ సుమారుగా రూ.70కోట్ల అప్పులకు చేరిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రతి నెల రూ.45 లక్షలు వడ్డీకింద చెల్లిస్తున్నామని,రైతులకు సుమారుగా రూ.32 కోట్లు బకాయి పడినట్లు ఇటీవల చైర్మన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఢిల్లీ మదర్ డెయిరీకాంట్రాక్టు రద్దు అయిన తర్వాతే నష్టాలువచ్చాయన్నారు. డెయిరీలో 300 మంది ఉండాల్సి ఉండగా 570 మంది ఉన్నారని, దీని వల్లెలకు రూ.1.80 కోట్ల భారం పడుతోందనిమధుసూదన్రెడ్డి చెప్పారు. ఇలా రకరకాల కారణాల వల్లడెయిరీ నష్టాల్లో కూరుకుపోయింది. అయితే ఆస్తుఅమ్మకంపై రైతుల నుంచి భిన్నాభిప్రాయాలువ్యక్తమయ్యాయి. కొందరు రైతులు ఆస్తులు అమ్మకుండాప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంటును తీసుకొచ్చి డెయిరీనినడిపించాలనే డిమాండ్ ను పాలకవర్గ సభ్యుల ముందు పెడుతున్నారు.

### కోట్లల్లో పేరుకుపోయిన పాల బిల్లులు..

డెయిరీకి సరఫరా చేసిన పాల బిల్లులు ప్రస్తుతం కోట్లలో పేరుకుపోయాయి. వందలాది చిన్న రైతులు, మహిళా సంఘాలు, పాల ఉత్పత్తి కేంద్రాలు చెల్లింపుల కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నాయి.ఈ బకాయిలతో రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతినడంతో వారు బ్యాంకులకే బాకీదారులుగా మారిపోయారు.మదర్ డెయిరీ పాల సరఫరా ఒప్పందాలు గత కొన్నినెలలుగా ప్రభుత్వ సంస్థల నుండి క్రమంగా తగ్గుతున్నాయి. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వసతిగృహాలకు సరఫరా కాంట్రాక్టులు ఇతర ప్రైవేట్ సంస్థలకు వెళ్లడంతో డెయిరీకి భారీ నష్టం ఏర్పడింది.

### పుణ్యక్షేత్రాలకు ఆగిపోయిన నెయ్యి సరఫరా...

నార్మక్స్ బ్రాండ్ నెయ్యి సరఫరా యాదాద్రి పుణ్యక్షేత్రానికో గత నెల రోజుల కింద నిలిచిపోయింది. దీని కారణంగా నెలకు లక్షల్లో ఆదాయం కోల్పోయినట్లు డెయిరీ అంతర్గత వర్గాలు చెబుతున్నాయి.

### రంగంలో విజిలెన్స్ శాఖ...

మదర్ డెయిరీలో కోట్ల రూపాయల స్కాములు వెలుగుచూస్తున్నాయన్న ఆరోపణలపై విజిలెన్స్ శాఖ దర్యాప్తు ప్రారంభించింది. పాల కొనుగోళ్లు, రవాణా కాంట్రాక్టులు, ముడి పదార్థాల కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని సమాచారం. సహకార శాఖ రాష్ట్ర కమిషనర్ కూడా ఈ వ్యవహారంపై స్వయంగా సమీక్ష నిర్వహించి వివరణలు కోరినట్లు తెలిసింది.

### కొరవడిన పర్యవేక్షణ ..

డెయిరీ పరిపాలనలో పర్యవేక్షణ పూర్తిగా క్షీణించిందని అధికారులు అంగీకరిస్తున్నారు. ఉత్పత్తి విభాగం, మార్కెటింగ్ శాఖ, ఆర్థిక విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం సమస్యల కు మూలమని చెబుతున్నారు. ఆదరణ కోల్పోతున్న 'నార్మక్స్.ఒకప్పుడు నాణ్యతకు ప్రతీకగా నిలిచిన నార్మక్స్ బ్రాండ్ ఉత్పత్తులు ఇప్పుడు మార్కెట్లో నిలదొక్కుకోలేకపోతున్నాయి. ప్రైవేట్ డెయిరీలు ఆకర్షణీయ ప్యాకేజింగ్, తక్షణ చెల్లింపులు, ప్రమోషన్ లతో మార్కెట్ను దక్కించుకుంటుండగా, మదర్ డెయిరీ ఉత్పత్తులు షెల్ఫ్లపై నిలిచిపోతున్నాయి.

### పీకలోతు కష్టాల్లో కార్మికులు...

డెయిరీ ప్లాంట్లలో పనిచేస్తున్న కార్మికులు నెలల తరబడి జీతాలు రాక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఉత్పత్తి తగ్గింది, షిఫ్టులు తగ్గాయి, వేతనాలు ఆలస్యమవుతున్నాయి. ఇలాగే కొనసాగితే రోడ్డున పడతామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### విపక్షాల నుంచిముప్పేట దాడి

మదర్ డైరీలో నెలకొన్న ఆర్థిక సంక్షేమంపై ప్రభుత్వం నుంచి చొరవ కరువైనట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. విపక్ష పార్టీలు ఈఅంశంపైప్రభుత్వంపైవిరుచుకుపడుతున్నాయి.

### మదర్ డెయిరీ భవిష్యత్తు ప్రశ్నార్థకమే..

ఎన్ డి సి సి తో ఒప్పందాలు కుదరక,బకాయిలు చెల్లించని పరిస్థితి కొనసాగితే,డెయిరీ ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోవడం ఖాయం.పాల సేకరణ తగ్గిపోతే పాడి రైతులు, ఉద్యోగులు, వినియోగదారులు తీవ్రంగా నష్టపోతారు.ఒకప్పుడు పాల పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న మదర్ డెయిరీ ఇప్పుడు పీకలోతు కష్టాల్లో తేలిపోతోంది.పవర్ ఉన్నా, పరువు లేని స్థితి దిశగా సాగుతున్న ది. తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న మదర్ డెయిరీ కి ప్రభుత్వం చేయూతన అందివ్వకపోతే మరింత సంక్షోభంలో చిక్కే అవకాశాలు లేకపోలేదు. బకాయిల పరిష్కారం, పర్యవేక్షణ బలోపేతం.లేకపోతే, మదర్ డెయిరీ కథ చరిత్ర పుటల్లోకి చేరిపోవడమే.

# ధాన్యం కొనుగోళ్లను సమర్ధవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ**

**మంత్రి ఎన్ ఉత్తమ కుమార్‌రెడ్డి**

**భువనగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో సాగు జరిగిందని, ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి రామకృష్ణా రావు తదితర ఉన్నతాధికారులు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, పౌరసరఫరా, సివిల్ సప్లై, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులకు విస్తృతంగా దిశానిర్దేశాలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 66.50 లక్షల ఎకరాల్లో ధాన్యం సాగు జరిగిందని, ఈ సీజన్‌లో 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారని తెలిపారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, ప్యాడీ క్లీనర్లు, తేమ కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాగాలి. రవాణా సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అవసరమైతే పై అధికారులను లేదా సంబంధిత మంత్రులను సంప్రదించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.మిల్లర్లు సమస్యలు సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ట్యాబ్ ఎంట్రీలు జరిగేలా చూడాలని, ఎంఎస్పీ ,బోనస్ చెల్లింపులో ప్రభుత్వ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, 'దేశంలో అత్యధికంగా ధాన్యం కొనుగోళ్లు జరిపే రాష్ట్రం తెలంగాణేన ని, ఇప్పటివరకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనుగోలు సాగిందని,అదే విధంగా ఈ సీజన్‌లో కూడా రోజుకో రోజు సాఫీగా కొనుగోలు జరుగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.అకాల వర్షాల అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలీన్ షీట్స్, నిల్వ సౌకర్యాలు ముందస్తుగా సిద్ధం చేయాలని ఆయన సూచించారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 328 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రతీ కేంద్రంలో గన్ని బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, టార్పాలీన్ షీట్లు వంటి మోలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరికృష్ణ, సివిల్ సప్లై అధికారి రోజారాణి, వ్యవసాయ అధికారి రమణారెడ్డి, ట్రాన్స్ ఫోర్ట్ అధికారి సాయి కృష్ణ, కోఆపరేటివ్ అధికారి శ్రీధర్, మార్కెటింగ్ అధికారి సబిత తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**అత్యాచార కేసులో నిందితుడికి 7ఏళ్ల జైలు శిక్ష**

**రూ. 15 వేల జరిమానా**

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 15 :**

నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు సంచలన తీర్పులకు నిలయంగా మారింది. కేసు గ్రావిటీ ని బట్టి కోర్టులో సాక్షాధారాలను పరిశీలించిన అనంతరం తమదైన శైలిలో నిందితులకు జైలు శిక్ష విధిస్తూ సమాజంలో నేరాలు చేయాలంటేనే భయపడే విధంగా జిల్లా ఫోక్సో కోర్టు నుంచి తీర్పులు వెలవడుతున్నాయి. ఇటీవల కాలంలో పలు అత్యాచార కేసుల్లో నిందితులకు గతంలో ఎన్నడూ లేని విధంగా శిక్షలు ఖరారు చేస్తూ ప్రజల దృష్టి ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో బుధవారం మరో అత్యాచార కేసులో గతంలో మాదిరిగానే సంచలన తీర్పు వెలువరించింది.ఓ మైనర్ పై అత్యాచారం కేసులో నల్లగొండ పోక్సో కోర్టు బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. 2019లో సూర్యపేట జిల్లా మోతే పోలీస్ స్టేషన్ పరిధిలోతొమ్మిదేళ్ల బాలిక పై అత్యాచారానికి పాల్పడిన ఉప్పల నాగార్జున ( 35 ) కు 7 ఏళ్ల జైలు శిక్ష, రూ.15 వేలు జరిమానా విధిస్తూ నల్లగొండ ఫోక్సో కోర్టు తీర్పును ఇంచార్జి న్యాయ మూర్తి రోజారమణి తుది తీర్పు విడుదల చేశారు.2019 లో సూర్యాపేట జిల్లా మోతే పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేసు న మోదు కాగా 2020 నుంచి కోర్టులో నడుస్తున్న వాదనలు కొనసాగుతున్నాయి. ప్రాసిక్యూషన్ ఆధారాలతో నిరూపించడంతో బాధిత బాలిక కి రూ. 7లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసింది.

# జార్ఖండ్ రాష్ట్రంలోని కరోడా ప్రాంతంలో రైలు ప్రమాదంలో చనిపోయిన వెంకటేశ్వర్లు

నేలకొరిగిన తెలంగాణ ఉద్యమ కెరటం

**గరిడేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన కీత వెంకటేశ్వర్లు బుధవారం రైలు ప్రమాదంలో మృతి చెందాడు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఈ ప్రాంతం నుంచి చురుకైన పాత్ర పోషించారు. వ్యక్తిగత పనులపై వెంకటేశ్వర్లు ఢిల్లీ వెళ్తుండగా మార్గమధ్యలో జార్ఖండ్ రాష్ట్రంలోని కదారు ప్రాంతంలో ప్రమాదవశాత్తు రైలు నుంచి పడి ప్రమాదానికి గురై చనిపోయినట్లు తెలిసింది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో కేసీఆర్ కి మద్దతుగా ఈ ప్రాంతంలోని తెలంగాణ ఉద్యమ పోరాటంలో తనదైన శైలిలో పోరాటం చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందాడు. కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసిన సమయంలో వెంకటేశ్వర్లు కూడా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని, వరంగల్ జిల్లాను జయశంకర్ జిల్లాగా ప్రకటించాలంటూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నాగార్జునసాగర్ లోని నీటి వాటాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందంటూ చెరువు కట్టపై నిరాహార దీక్ష చేపట్టాడు. ఈ ప్రాంతంలో జరిగిన ఉద్యమంలో పాల్గొన్న వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో జాప్యం జరుగుతున్న సమయంలో కొంత మానసిక ఆందోళనకు గురై అనారోగ్యం పాలయ్యాడు. నిరంతరం తెలంగాణ అంటూ, ఉద్యమం అంటూ ప్రతి కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వర్లు ఒక సందర్భంలో మానసిక స్థితిని కోల్పోయినట్లు





అందరూ భావించారు. వెంకటేశ్వర్లు మాత్రం తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ప్రతి కార్యక్రమాన్ని పాలుపంచుకున్నాడు. వెంకటేశ్వర్లు రైలు ప్రమాదంలో చనిపోవడం పట్ల మండల బిఆర్ఎస్ నాయకులు, మలిదశ ఉద్యమ కారులు సంతాపం వ్యక్తం చేశారు. జార్ఖండ్ పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వెంకటేశ్వర్ల కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు బయలుదేరినట్లు స్థానికులు తెలిపారు. ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమ కెరటం ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో చనిపోవడం స్థానికులను కలచివేసింది.

# శ్రీ గంధం చెట్ల మొద్దులను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

మధ్యప్రదేశ్‌కు చెందిన ముగ్గురు నిందితులు అరెస్ట్, పరారీలో ముగ్గురు..

11 శ్రీ గంధం మొద్దులు, పలు వస్తువులు స్వాధీనం ..

నల్లగొండ డిఎస్పి కొలను శివరాంరెడ్డి

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 15:** గత రెండు నెలలుగా నల్లగొండ జిల్లా, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో రైతులు కొన్ని సంవత్సరాలుగా పెంచుకున్న శ్రీగంధం చెట్లను నరికి షాగను అమ్ముకుంటున్న అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాం రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను తరలించామని, మరో ముగ్గురు పరార్ లో ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 11 శ్రీగంధం మొద్దులతో పాటు దొంగ తనానికి ఉపయోగించే రెండు బైక్ పీ31బిఎస్1571, పీ28డీక్యూ 2491 బైకులు, 3 రంపాలు, 2 గొడ్డల్లు, ఫెన్సింగ్ వైర్ కట్ చేసే ఒక కట్టర్, 2 మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నల్లగొండ జిల్లాలో గత రెండు నెలలుగా రైతులు కొన్ని సంవత్సరాల కాలం పాటు పెంచుకున్న శ్రీగంధం చెట్లను అక్రమంగా నరికి దొంగతనాలకు పాల్పడుతున్నారని సమాచారం సెప్టెంబరు 30 న అర్ధ రాత్రి సమయములో కనగల్ మండల పరిధి లోని నేషనల్ హైవే 595 రోడ్ కి సమీపంలోని శ్రీ గంధం చెట్లు ఉన్న చిలుక విద్యాసాగర్ తోట లోకి వెళ్ళి చెట్లు కోసే రంపం మిషన్ లు, గొడ్డల్లు, ఉపయోగించి తోటలో 10 శ్రీగంధం చెట్ల మొద్దులు దొంగిలించుకొని, ఇంకా 5 శ్రీగంధం చెట్ల నరికి వదిలివేసినారని చిలుక విద్యాసాగర్ రెడ్డి పిర్యాదుపై కేసు నమోదు చేశారు. కేసు పరిశోధనలో భాగంగా, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల ప్రకారం నల్లగొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి ఆధ్వర్యములో నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 6 గంటల సమయంలో కనగల్ పోలీసులు నల్గొండ - దేవరకొండ రహదారిపై రంగారెడ్డి బంగ్లా వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. ఆ క్రమంలో దేవరకొండ వైపు నుండి నల్గొండ వైపు కి రెండు బైక్ పీ31బిఎస్1571, పీ28డీక్యూ 2491 లపై వెలుతున్న ముగ్గురు అనుమానస్పదంగా వెనుకకు తన బైక్ లను తిప్పుకొని వెళ్ళుచుండగా వారిని కనగల్ పోలీసులు పట్టుకొని తనిఖీ చేశారన్నారు. బైక్



ల పై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా మహారాష్ట్రకు చెందిన అన్నాభౌ లక్ష్మణ్ గైక్వాడ్ (పరారీలో), మధ్యప్రదేశ్ రాష్ట్రం కాట్ని జిల్లా జానక్పుర్ తాలూకా గాంధీగ్రామ్ గ్రామానికి చెందిన దివానా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఆరుద్య గ్రామానికి చెందిన దద్ద సింగ్, మధ్యప్రదేశ్ రాష్ట్రం సాగువ గ్రామానికి చెందిన మజాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జవాస్ (పరారీలో), అజబా (పరారీలో) ఉన్నారు. నల్గొండ జిల్లాలో గత రెండు నెలలో కనగల్ మండలంలోని తెలకంటి గూడెం, తిమ్మన్న గూడెం,నార్కట్ పల్లి మండలం, గుర్రంపోడు మండలం, నల్లగొండ రూరల్, చందూరు మండలం మొత్తం 6 దొంగతనాలు చేసినారు.వీరు 40 కేజిల షాగాను అప్పచెప్పాగా, ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున 50,000 ఇవ్వడం జరిగిందనీ, నేరం ఒప్పుకోగా నిందితులను నేడు అరెస్టు చేసి రిమాండుకు తరలించడం జరిగిందన్నారు. వీరు వివిధ ప్రాంతాల్లో రైతులు పెంచిన సుమారు 166 శ్రీగంధం చెట్లు నరికి నష్టపరచగా సుమారు రూ. 1 కోటి 66 లక్షల విలువగల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. ఈ కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో త్వరితగతిన చేదించిన చండూర్ సీఐ కె. ఆదిరెడ్డి, ఎస్ఐలు కె. రాజీవ్ రెడ్డి, వెంకన్న, సైదా బాబు, సిబ్బంది వి.రమేష్, జానకి రాములు, తిరుమలేష్, శ్రీకాంత్, రాజు, బాలకోటి, శంకర్, శేఖర్, సురేశ్, రమేశ్, వెంకట్ రెడ్డి లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించినారు.

# పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

పి.ఓ.డబ్ల్యూ ... ...

**నకిరేకల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త,** ప్రగతిశీల మహిళా సంఘం పి.ఓ. డబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను ఈ నెల 17,18న నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో జరుగుతున్నాయని, ఈ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలనీ పి. ఓ. డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు బూరుగు లక్ష్మి పిలుపు నిచ్చారు.నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ వద్ద శిక్షణా తరగతుల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పి.ఓ.డబ్ల్యూ సంస్థ మహిళా సమస్యలపై, స్త్రీ, పురుష సమానత్వం కోసం గత 50సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ తదితర మాదక ద్రవ్యాలను అరికట్టాలని దశాబ్దాలుగా ఆందోళనలు చేస్తుందని అన్నారు. హింసకు కారణమైన మాదక ద్రవ్యాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మహిళా సమస్యలపై నిరంతరం పి.ఓ.డబ్ల్యూ కొట్లాడుతుందని తెలిపారు. అందులో భాగంగా మహిళా కార్యకర్తలకు రాజకీయ, ఆర్థిక సామాజిక అంశాలపై రాజకీయ తర్ఫీదు ఇవ్వడానికి అక్టోబర్ 17,18 న రాష్ట్ర శిక్షణ తరగతులు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ తరగతులకు రాష్ట్ర నలుమూలల నుండి150మంది మహిళా ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యూ నాయకులు మర్రి సంతోష,పుష్ప,రాణి, ఎల్లమ్మ, ఎస్ కె సైదా, వెంకటమ్మ, స్వరూప, నాగమణి, యాదమ్మ, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## యువతి అదృశ్యంపై కేసు నమోదు

**చిట్యాల రూరల్, అక్టోబర్ , ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బుస్సు యాదయ్య కుమార్తె రేణుక (24) ఎమ్మెస్సీ పూర్తి చేసి కొంతకాలంగా ఇంటి వద్దే ఉంటూ ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతుంది. రేణుక ఈనెల 4న ఉదయం 5.30గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళింది. దీంతో కుమార్తె కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఫోన్ చేశారు. స్పందించకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బంధువులు, తెలిసిన వారి ఇళ్లల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో రేణుక తండ్రి పోలీస్‌స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## ట్రాఫిక్ విమెన్ పిసికి గాయాలు..

వెంటనే స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ..

ఆసుపత్రిలో సొంత డబ్బులతో వైద్యం చేయించిన

ఎస్సై విజయభాయి

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 15 :** విధుల్లో పాల్గొనేందుకు డ్యూటీ పాయింట్ వద్దకు వెళుతున్న మహిళ కానిస్టేబుల్ కు గాయాలు కావడంతో వెంటనే స్పందించి ఆసుపత్రిలో చేర్పించి సొంత డబ్బులతో వైద్యం చేయించిన ట్రాఫిక్ ఎస్ఐ విజయ భాయ్. నల్లగొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ సిరి నలగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద మధ్యాహ్నం 2 గంటల సమయంలో విధులు నిర్వహించేందుకు తన స్కూటీపై వెళ్తుంది. ఈ క్రమంలో వెనుకాల నుంచి వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారుడు సదరు మహిళా కానిస్టేబుల్ స్కూటీని ఢీకొట్టడంతో మహిళ కానిస్టేబుల్ కిందపడి గాయాల పాలయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ విజయభాయి స్పందించి అక్కడికి చేరుకొని మహిళ కానిస్టేబుల్ ను జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి తన సొంత డబ్బులతో వైద్య సేవలు అందించారు. మహిళా కానిస్టేబుల్ ముఖానికి రక్త గాయాలు కావడంతో వైద్య చికిత్సలు అందించిన అనంతరం మహిళా కానిస్టేబుల్ సిరిని ఆమె తల్లికి అప్పగించి ట్రాఫిక్ ఎస్ఐ విజయ భాయ్ మానవత్వాన్ని చాటుకున్నారు.



## బిసి సంఘాల బంద్ ను విజయవంతం చెయ్యాలి :

**చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో 42!! బీసీ రిజర్వేషన్ల అమలుకు బిసి సంఘాలు ఈ నెల 18న చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు తెలంగాణ మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు . బిసి వర్గాల హక్కుల సాధన కోసం, రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల్లో న్యాయం జరగాలనే డిమాండ్‌తో ఈ బంద్ నిర్వహించడం సముచితం అని అన్నారు. బిసి వర్గాలు రాష్ట్ర నిర్మాణంలో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినా, ఇప్పటికీ తమకు తగిన గౌరవం, స్థానాలు లభించకపోవడం బాధాకరమని, ప్రభుత్వం వెంటనే బిసి వర్గాల సమస్యలపై దృష్టి సారించి, తగిన చర్యలు తీసుకోవాలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ అమలుకు కృషి చేయాలని కోరారు. ఈ బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో విజయవంతం చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు అన్ని సంఘాలు, వ్యాపార వాణిజ్య విద్య ఉద్యోగ సంఘాలు సంఘటిత అసంఘటిత కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

**నడిగూడెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సిపిఆర్ పై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా త్రిపురవరం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఎవరైనా అకస్మాత్తుగా అపస్మారక స్థితిలో ఉన్నట్లయితే,గుండెపోటు లాంటివి వచ్చినట్లయితే వెంటనే సిపిఆర్ చేయడం వలన ప్రాణాలను కాపాడవచ్చు.చుట్టూ ఉన్న పరిసరాలను గమనించి అత్యవసర సేవలకు 108 కి ఫోన్ చేయాలని అన్నారు.పల్స్, శ్వాస ఆడుతుందో లేదో చూసి సిపిఆర్ మొదలుపెట్టాలి అన్నారు.30:2 ప్రకారం అనగా 30సార్లు చాతినొక్కడం, రెండుసార్లు కృత్రిమ శ్వాస ఇవ్వడం ద్వారా మిగిలిన అవయవాలకు రక్తప్రసరణ జరుగుతుంది అన్నారు.తద్వారా ఆపదలో ఉన్న ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వారవుతారు అని అన్నారు.



ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి,ఏఎన్ఎం రాధ,ఆశ లక్ష్మి   మ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి,చైతన్య,అరుణ ,జ్యోతి ,హరిత, సునీత,సరిత, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి,చైతన్య,అరుణ, జ్యోతి, హరిత, సునీత, సరిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గుండె,ఊపిరితిత్తుల పునర్జీవనం పై విద్యార్థుల కు అవగాహన

**మునగాల ,అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



గుండె, ఊపిరితిత్తుల పునర్జీవనం పై (సిపిఆర్)విధానం పై విద్యార్థులకు

డాక్టర్ వినయ్,డాక్టర్ వైష్ణవి,ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు అవగాహన కల్పించారు.బుధవారం మండల పరిధిలోని రేపాల పి హెచ్ సి ఆధ్వర్యంలో తాడ్వాయి సెయింట్ హాన్స్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు ఆకస్మికంగా గుండె పోటుతో మరణిస్తు న్నారని ఎవరై నా గుండె సమస్య తో మరణించినట్లయితే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం (సిపిఆర్) ద్వారా బ్రతికించవచ్చునని తెలిపారు.ఆహార అలవాట్లు, వ్యాయామం,శారీరక శ్రమ లేకపోవడం తో గుండె పోటు వస్తుంద న్నారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం చేయాలన్నారు . మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలన్నారు. ఎక్కువగా నూనె పదార్థాలు తీసుకో వద్దన్నారు.నాణ్యమైన వంట నూనెలు వాడాలన్నారు.విద్యార్థులు ఆహారపు అలవాట్ల పై తల్లిదండ్రు ల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమం లో స్కూలు టీచర్లు,విద్యార్థులు,ఆశ కార్యకర్త మయూరి తదితరులు పాల్గొన్నారు.




# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**నడిగూడెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



మండలంలోని బృందావనపురం,సిరిపురం,తెల్లబెల్లి గ్రామాలలో బుధవారము పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు.ఇంటింటికి వెళ్లి పశువులకుటీకాలు వేశారు.200 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి అఖిల,రవికుమార్ తెలిపారు. రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నవంబర్ 15వరకు గ్రామాల్లో గాలికుంటు వ్యాధినివారణ టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపాద న కీలకం

**మునగాల ,అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లో పశు సంపాద న కీలకమని రేపాల ప్రాథమిక పశు వైద్య అధికారి డాక్టర్ మమత అన్నారు.బుధవారం మునగాల మండలం రేపాల గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క టీకాతో పశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచవచ్చు అన్నారు.గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ కొరకై గాలికుంటు టీకాలు ఇస్తున్నామని ఈ అవకాశాన్ని పశు పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి నుంచి గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా నెలరోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ ప్రమీల,గోపాలమిత్ర శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల గుర్తింపుకు గ్రామసభలు

**నడిగూడెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నడిగూడెం, బృందావనపురం గ్రామాలలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకపనుల గుర్తింపుకు గ్రామసభలు నిర్వహించారు.ఎంపీడీవో మల్సూర్, ఏపీవో రవి, టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉమారాణి, నారాయణరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. 2026-27 సంవత్సరానికి గాను గ్రామపంచాయ తీలలో ఏప పనులు చేపట్టాలి అనే విషయమై గ్రామ సభలు ఏర్పాటు చేసి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఉపయోగపడేపనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలువురుకోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పనులు గుర్తింపుకు వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అండగా ఉంటుంది

**నడిగూడెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన పాతకోట్ల రామయ్య మృతి బాధాకరమని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు.బుధవారం మృతుని పార్థివదేహం పై పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రామయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాగిత రామచంద్రపురం ప్యాక్స్ చైర్మన్ గోసుల రాజేష్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,దున్నా శ్రీనివాస్,వేపూరి సుదీర్,మచ్చికంటి వెంకటరెడ్డి, మీడిదొడ్డి శ్రీను, కత్తి విజయ్,దున్నా లింగయ్య,ఎలుగూరి నాగరాజు,గద్దల వెంకటేశ్వర్లు,కొండా పూర్ణా బిఆర్ఎస్ నాయకులు మారుతి ఉపేందర్,దాసరి శ్రీను,పందిటి క్రాంతి కుమార్,బుడే గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సర్వే

**నడిగూడెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



ఎన్ఎస్ఎస్ ఏడురోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరవరోజు బుధవారం ఏక్లాస్ ఖాన్‌పేట,ఏక్లాస్ ఖాన్‌పేట తండాల్లో ఇంటి ఇంటికి వెళ్లి అధికారిక విద్య సాధారణ ఉపాధిలో లేని యువత సర్వేను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించారు.ఈ సర్వేలో 15 -29 సంవత్సరాల వయసు గల కుటుంబసభ్యుల సంఖ్య కుటుంబ ఆదాయం వివాహ సమయంలో వయస్సు కుటుంబ సభ్యుల విద్యాస్థాయి,పోటీ పరీక్షలకు సన్నద్ధతలో తల్లిదండ్రుల సహకారం బలహీనమైన ఆరోగ్యం లేదా వైకల్యం అనే విషయాలపై సర్వే చేశారు.ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జాన్‌పాషా,కర్నాటి శ్రీధర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నర్సి రెడ్డి,భాస్కర్,ఉపాధ్యాయులు ఉపేందర్, సురేష్,అధ్యాపకులు శైలజ,మణి కాటంరాజు,రవివర్మ పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో శ్రీ స్వామివారి నిత్య కళ్యాణోత్సవం

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో బుధవారం వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారు లు గర్భాలయంలోని మూలవర్లను మేల్కొల్పి నిత్యారాధనలకు శ్రీకారం చుట్టారు. బిందె తీర్థం బాలభోగం నివేదించారు.కవచమూర్తులకు సువర్ణ పుష్పాలతో అర్చన జరిపారు. వేదమంత్ర పటనాలతో అష్టోత్తరం, స్వర్ణ పుష్పారాధన పర్వాలు కొనసాగించారు. అష్టభుజ మండపంలో శ్రీ సుదర్శన నరసింహ హోమం, శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై కళ్యాణమూర్తులను సాయంత్రం అలంకార జోడు సేవల ఊరేగింపు తతంగాలను నిర్వహించారు.దర్బార్ సేవొత్సవం చేపట్టారు. రాత్రి స్వయంభులకు ఆరాధన సహస్రనామార్చన జరిపారు.

# అయ్యప్ప ఆలయంలో స్వాములకు ఘనంగా 9వ రోజు అన్నదానం

**అనంతగిరి సెప్టెంబర్ 15 ప్రభాత వార్త:**



మండల కేంద్రంలోని తెలంగాణ మినీ శబరిమల శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో నిత్యాన్నదానం 9వ రోజు సైతం ఘనంగా కొనసాగింది.అయ్యప్పదీక్షచేపట్టిన 550మంది స్వాములు బిక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులతో పాత్రులు కావాలని కోరారు.అన్నదానానికి దాతలుగా వ్యవహరిస్తున్న వారిపై స్వామివారి కరుణకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో పందిరి వీరయ్య,కొండపల్లి కిషన్‌రావు,గింజుపల్లి సురేష్, గాధం లింగయ్య, పి,నరసింహారావు, ఐ వెంకటేశ్వర్లు,కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్,అల్లెబోయిన కోటయ్య,గాదం శ్రీను,దార్ల శ్రీను,సీ హెచ్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ లో మద్యం సేవించి రాష్ డ్రైవింగ్

## హద్దు మీరుతున్న ఆకతాయిల ఆగడాలు..

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త ,అక్టోబర్ 15:**

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలని లో రోజు రోజుకు ఆకతాయిల ఆగడాలకు హద్దూ,అదుపూ లేకుండాపోతోంది. రోజు పెచ్చుమీరుతున్న ఆకతాయిల చర్యలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.మద్యం సేవించి రణగొణధ్వనులు, వింతైన హారన్లతో ర్యాష్ డ్రైవింగ్ తో ద్విచక్ర వాహనాలు నడుపుతూ స్థానికులను భయాందోళనలకు గురిచేస్తున్నారు.వీధుల వెంట పాఠశాలల ముందు ఇష్టారాజ్యంగా వాహనాల పై చెక్కర్లు కొడుతున్నారు.ఎటు నుంచి బైక్ వస్తుందో..ఎవరిని ఢీ కొడతారో తెలియక జనం బెంబేలెత్తిపోతున్నారు.ఎవరైన ప్రశ్నించినా.. అంత వేగం ఎందుకు? అడిగితే మద్యం మత్తులో దాడికి దిగుతున్నారని స్థానికులు వాపోతున్నారు.ప్రధాన రహదారుల్లో ఒకటైన హిల్ కాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి బస్టాండ్ మార్గంలో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల ల ముందు ఒకే బైక్‌పై నలుగురుకి తగ్గకుండా ఆకతాయిలు మద్యం సేవించి అమ్మయిల ముందు రెచ్చిపోయి మితిమీరిన రాకెట్ స్పీడ్ వేగంతో వాహనా లు నడుపుతూ వాహనాలపై విన్యాసాలు చేయటం సర్వసాధారణమై పోయింది. మరొక విషయం ఏంటంటే వీళ్ళందరూ మైనర్లు కావడం గమనార్హం.వారికి భయం లేదు,బాధ్యత లేదు తమ ప్రాణాలతో చెలగాటమా



డటమే గాకుండా ఇతరుల ప్రాణాలకు యమదూతలుగా మారుతున్నారని నాలుగు రోజుల క్రితమే ఇంటిముందు వాకింగ్ చేస్తున్న ఒక వ్యక్తిని గుద్దటం తో ఆవ్యక్తి మరణించడం గమనార్హం. పాదాచారులు వాహనదారులు ప్రాణా లను అరిచేతులో పెట్టుకొని రోడ్డువెంట నడవవలసి వస్తుందని వీరి విషయం లో పోలీసుశాఖ ఉపేక్షి ంచకుండా వారు తక్షణమే స్పందించి వీరి ఆగడాలకు చెక్‌పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని స్థానికులు కోరుతున్నారు.

---

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆకాంక్ష విద్యార్థులు ఎంపిక

**హాలియా, ప్రభాతవార్త,అక్టోబర్ 15:**



ఈనెల 14న సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ లో 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 14 కబడ్డీ పోటీల్లో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానం సాధించింది.నల్లగొండ జిల్లా తరఫున ఆడిన హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థులు శి.జగన్ శి.అనిల్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఈనెల15,16,17 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్, కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ

**కోదాడ ,అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



స్టూడెంట్స్ సేఫ్టీ యాంటీ ట్రాఫికింగ్ పై స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో మంగళవారం ప్రారంభించిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ సలీం షరీఫ్ మాట్లాడుతూ స్టూడెంట్ సేఫ్టీ యాంటీ ట్రాఫికింగ్ లపై రెండు రోజులు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లోని నేర్చుకున్న విషయ పరిజ్ఞానా న్ని పాఠశాలలో అమలుపరచాలని కోరారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భద్రత రక్షణ లపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.కోదాడ , మునగాల,చిలుకూరు,నడిగూడెం,అనంతగిరి మండలాలకు చెందిన 49 మంది ఉపాధ్యాయులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలతో పాటు ఉపాధ్యాయులకు మాడ్యూల్స్ అందించారు. అదేవిధంగా ఇవే మండ లాలకు చెందిన సాంఘిక,ఆంగ్ల బోధన ఉపాధ్యాయులకు ట్రాన్సాక్షన్ ఆఫ్ టెస్ట్ బుక్స్ ఆన్ డిజిటల్ లిటరసీ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమంలో ఆర్పిలు చంద్రయ్య,స్నేహలత,బడుగుల సైదులు , రవికుమార్,జోసఫ్ కరుణాకర్ రెడ్డి ,రామకృష్ణ ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**కోదాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం కలాం జయంతి సందర్భంగా స్థానిక గాంధీ పార్క్ లో గల కలాం విగ్రహానికి స్వర్ణ భారతి, విజయీభవ ట్రస్టు, ఇరుకుళ్ల ఫౌండేషన్, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి తొలి మిస్సైల్ ను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పేద కుటుంబంలో జన్మించి ప్రపంచవ్యాప్తంగా అభిమానులును సంపాదించుకున్నారన్నారు. రాష్ట్రపతి గా ఎదిగిన గొప్ప శాస్త్రవేత్త, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని,రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలామ్ అని ఆయన సేవలను



కొనియాడారు.అనంతరం కలాం ఆశయాలు సాధిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రి ప్రగడ భారతారావు,పోతుగంటి నాగేశ్వరరావు లను అబ్దుల్ కలాం అవార్డుల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు, చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, కోశాధికారి ఇరుకుళ్ల చెన్నకేశవరావు,పందిరి సత్యనారాయణ,మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్,సాయి,వెంకటరమణ,నరేందర్,గీతా,వంగవీటి లోకేష్, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

---

## నిందితునికి జైలు శిక్ష

**నిడమనూరు, ప్రభాతవార్త , అక్టోబర్15:**

అనుముల మండలం హాలియా పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుసగా బైక్ దొంగతనాలు చేసిననిందితుడు మహమ్మద్ జానీ ఇబ్రహీంపేట అనుముల ఖి మండలం కు కోర్టు శిక్ష విధించింది. 2025 అక్టోబర్15 న నిడమనూరు జే ఎఫ్ సి ఎం కోర్టు మెజిస్ట్రేట్ టి స్వప్న తీర్పు విలువరించారు. నిందితుడు అయినా నాలుగు కేసుల్లో (165,166,169,/2025 176/2024) దోషగా తేలడంతో, కోర్టుశిక్ష విధించింది.మూడు కేసుల్లో ఒక సంవత్సరం కఠిన ఖైదు ఒక కేసులో రెండు నెలల కఠిన ఖైదు విధించింది 200 జరిమానా ( జరిమానా చెల్లించని జరిమానా చెల్లించని పక్షంలో పది రోజుల సాధారణ 5 విధించింది. హాలియా ఎస్ఐ బి సాయి ప్రశాంత్ దర్యాప్తు చేయగా ఏపీపీ సాధన వాదన సమర్థంగా నడిపించినట్లు పేర్కొన్నారు హాలియా పోలీసులు చేసిన కఠిన దర్యాప్తులో నిందితుడి కి శిక్ష విధించినట్లు తెలిపారు .




## సబ్సిడీపై వేరుశెనగ విత్తన పంపిణీ

**తిరుమలగిరి సాగర్,అక్టోబర్ 15,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బుధవారం నెల్లికల్ రైతు వేదిక నందు ఆహార నూనెల జాతీయ యంత్రాంగం పథకంలో భాగంగా వంద శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను హాలియా డివిజన్ సహ వ్యవసాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం ప్రోత్సహయించి అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. తప్పనిసరిగ సాగు చేయాలని రైతు లకు తెలియచేసి వాటిలోని రకాలు అయినా కదిరి లేపాక్షి రకం వేరుశనగ విత్తనాల సాగులో తగు మెలకువలు పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడిని పొందవచ్చు అని అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ సభ్యులు ఏఈఓ లు, మండల రైతులు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువకు గండి

### నీట మునిగిన బత్తాయి తోటలు

**హాలియా,ప్రభాతవార్త, అక్టోబర్ 15:**



అనుముల మండలం ఈశ్వర్‌నగర్ సమీపంలోని వరదకాల్వ పరిధిలోని డీ 8 మైనర్ కాల్వకు భారీవర్షాల కారణంగా గండిపడింది. అనుముల శివారులో ఉన్న పెద్దగూడెం గ్రామానికి చెందిన మల్‌రెడ్డి జనార్ధన్‌రెడ్డి అనే రైతు బత్తాయితోట వరకే మైనర్ కాల్వను తీశారు.ఆ తరువాత కాల్వను త్రవ్వకపో వడంతో అక్కడి నుంచి కాల్వ లో ప్రహించే నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోయింది.వరద కాల్వలో నుంచి వచ్చే నీరంతా రైతుల బత్తాయి తోటల మీదుగా భారీ వరదగా వెళ్తుంది. బత్తాయి తోటల్లో రోజుల తరబడినీరు నిలబడి చెట్లు నీటి ఊటబట్టి దెబ్బతింటున్నాయి.దీంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి డీ8 మైనర్ కాల్వకు పడిన గండిని పూడ్చి నష్టం జరగకుండా చూడాలని పలువురు రైతులను కోరుతున్నారు.ఈ విషయం పై లోలెవల్ కెనాల్ ఏఈఈ మల్లయ్య మాట్లాడుతూ 27 డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు లైనింగ్ శాంక్షన్ ఐందని,త్వరలోనే ఆ పనులను ప్రారంభిస్తామన్నారు.బ్యాకింగ్ అవసరమున్న చోట్ల మరమ్మతులను చేపడ్తామన్నారు.

## జాతీయ గణాంక అధికారుల సర్వే

**రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో బుధవారం జాతీయ గణాంకా అధికారులు సర్వే నిర్వహించారు.వ్యవసా య గణాంకాల గురించి ఈ కార్యక్రమం చేపడుతు న్నట్లు చెప్పారు.పంట విస్తీర్ణం సాగునీరు ద్వారా, వర్షాధార పంటల వివరాలు సేకరించారు. ఇలా అన్ని గ్రామాలలో చేపట్టడం ద్వారా మండల,జిల్లా,రాష్ట్ర పంటల సాగు విస్తీర్ణం పంటల దిగుబడి వివరాలు నమోదు అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ గణాంకాధికారి కవితా రాణి, ఏఈఓ అంజయ్య తదితరులు ఉన్నారు. క్షేత్ర సందర్శన, రైతులతో కలిసి మాట్లాడి గణ్నాక వివరాలు తెలుసుకొని నమోదు చేసుకున్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయాలి

## బిజెపి రాష్ట్ర నాయకుడు గంగిడి మనోహర్‌రెడ్డి



*మర్రిగూడ,15అక్టోబర్,ప్రభాతవార్త:*
స్థానిక ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం,మండలంనుండి కార్యకర్తలు పోటీచేసి కాషాయ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు, మునుగోడు ఇన్చార్జ్ గంగిడి మనోహర్‌రెడ్డి,జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి సూచించారు. మర్రిగూడ మండల కేంద్రంలోని గుమ్మకొండ కొండల్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బిజెపి మండల అధ్యక్షుడు రాజేంద్రనాయక్ అధ్యక్షతన నాంపల్లి,మర్రిగూడ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపుకోసం ప్రధానమంత్రి అందజేసే సంక్షేమాలను ప్రతి గ్రామ ఓటరుకు,ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ జెడ్పీటిసిగా పిట్టల శ్రీనివాస్,పందుల రాములుగౌడ్‌లు పోటీచేసేందుకు ముందుకు వచ్చారు.ఎరుగండ్లపల్లి ఎంపిటిసి అభ్యర్థిగా నారోజు కుమారస్వామి తన మేనిఫెస్టో ఆధారంగా గెలుపు తథ్యం అంటూ ధీమా వ్యక్తంచేశారు. గ్రామంలో పలుకార్యక్రమాలను గతంలో నిర్వహించానని, మరెన్నో పథకాలుకూడా గ్రామంలో అభివృద్ధికోసం చేపడతానని ఆయన తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో, మండల స్థాయిలో కూడా కార్యకర్తలకు,నాయకులకు ధైర్యాన్ని ఇచ్చేవిదంగా జిల్లా,రాష్ట్రస్థాయి నాయకులు ఎప్పటికప్పుడు తోడుఉండాలని కోరారు. ఇందులో భాగంగా దసరాపండుగ సందర్భంగా పలువురు కార్యకర్తలపై పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు అయ్యాయని,అక్రమ కేసులను తొలగించేందుకు ఇటీవల జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశామని,తగుచర్యలు చేపట్టాలని సమావేశంలో నాయకులను కోరారు. అనంతరం బిజెపి ఓబిసిమోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ స్వగృహంలో ఆయన తండ్రి రాములు సంవత్సరీకం కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకుడు,మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ డా.గంగిడి మనోహర్‌రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి,ఓబిసి మోర్చా కార్యదర్శి జక్కల్ రాజు యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు, నాంపల్లి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దాచేపల్లి నరసింహగుప్త,గ్యార గోపాల్,పందుల రాములు,వేనేపల్లి శ్రీనివాస్‌రావు,గ్యార యాదగిరి, కుమారస్వామి, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.




## ఎంబిబిఎస్ సీటు సాధించిన యశ్వంత్‌రెడ్డికి అభినందన



*చండూరు,15అక్టోబర్,ప్రభాతవార్త:*
చండూరు మున్సిపాలిటీలో గల లక్కినేనిగూడెంకు చెందిన ఏనుగు అమరేందర్‌రెడ్డి మాధవి కుమారుడు యశ్వంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో వనపర్తి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు.ఈ సందర్భంగా యశ్వంత్‌రెడ్డిని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు బుధవారం గాంధీజీ పాఠశాలలో ఘనంగా సన్మానించి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏనుగు అమరేందర్‌రెడ్డి గతంలో బైక్ మెకానిక్‌గా చేసి,ప్రస్తుతం వ్యవసాయం చేస్తూ,తమ ఇద్దరు పిల్లలను కష్టపడి చదివించారని,వారి కూతురు హారిక టిఆర్‌ఆర్ కాలేజి పటాన్ చెరువులో ఎంబిబిఎస్ సీటు సాధించిందని,ప్రస్తుతం కుమారుడు యశ్వంత్‌రెడ్డి మెడికల్ సీటు సాధించడం గర్వకారణమన్నారు.ఇద్దరు విద్యార్థులు పదవ తరగతి వరకు గాంధీజీ విద్యాసంస్థలలో చదివారని,వీరిని ఆదర్శంగా తీసుకొని అందరు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.భవిష్యత్తులో వీరిద్దరూ మంచి డాక్టర్లుగా పేరు ప్రఖ్యాతులు సాధించి,ఈ ప్రాంతానికి,సమాజానికి సేవచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్స్ భార్గవ్,పులిపాటి రాధిక,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వినియోగదారులకోసం బిఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్లు



*చింతపల్లి,15అక్టోబర్,ప్రభాతవార్త:*
భారత సంచార్ నిగమ్ లిమిటెడ్(బిఎస్ఎన్ఎల్) ప్రిపెయిడ్ మొబైల్ వినియోగదారులకోసం

దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది.ఈ నెల 15నుంచి నవంబర్ 15వరకు ఈ ప్రత్యేక పథకం అమలులో ఉంటుందని బిఎస్ఎన్ఎల్ దేవరకొండ సబ్ డివిజనల్ ఇంజనీర్ పిన్నంశెట్టి శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రత్యేక పథకం దీపావళి బొనాంజ వివరాలను ఆయన తెలిపారు.బిఎస్ఎన్ఎల్ ప్రిపెయిడ్

మొబైల్ వినియోగదారులు కేవలం ఒక్క రూపాయితోనే కొత్త కనెక్షన్ పొందవచ్చని,ఈ పథకంలో ఇతర ఆపరేటర్లనుండి బిఎస్ఎన్ఎల్‌కు ఎంఎన్‌పిద్వారా వచ్చే వినియోగదారులకు కూడా వర్తిస్తుందని,ఒక్కరూపాయితోనే 30 రోజులపాటు అన్ని నెట్‌వర్క్‌కు అపరిమిత కాల్స్,ప్రతిరోజు 2జిబి డేటా 40కెబిపిఎస్ వేగంతో ఉంటుందని,,రోజుకు 100ఎస్ఎం ఎస్‌లు ఉచితమని వివరించారు.ఈ ఆఫర్ కొత్తగా ప్రిపెయిడ్ కనెక్షన్ తీసుకునేవారితోపాటు, పోర్టబులిటి(ఎంఎన్‌పి)ద్వారా బిఎస్ఎన్ఎల్‌లోకి మారేవారికి అందుబాటులో ఉంటుందని, అంతేకాకుండా అదనంగా సిమ్‌కార్డు ఉచితంగా ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

## సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం



*చింతపల్లి,15అక్టోబర్,ప్రభాతవార్త:*
సిపిఆర్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం చింతపల్లి ఎంపిడివో సమావేశ మందిరంలో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రపంచవ్యాప్తంగా అధికంగా గుండె జబ్బుల కారణంగా అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని,చిన్నవయసులోనే హార్ట్ ఎటాక్‌కు గురవతున్నారని డా.శ్రీదేవి అన్నారు.ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన పెంచుకోవాలని,అత్యవసర సమయంలో తోటివారిని కార్డియాక్ అరెస్టునుండి సిపిఆర్ చేసి ప్రాణాలు నిలబెట్టవచ్చని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధవహించాలని,పోషకాహారం తీసుకుంటూ,జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని,ఆహారంలో ఉప్పును తగ్గించాలని సూచించారు. జీవనశైలి మార్పుద్వారానే ఆయుర్ధాయం పెరుగుందని,వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో, కెజిబివిలలో సిబ్బందికి,విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుజాత,ఎమ్మార్వో రమాకాంత్‌శర్మ,మండల స్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని రాణికి ప్రోత్సహాక బహుమతి



*నాంపల్లి,15అక్టోబర్,ప్రభాతవార్త:*
దామెర గ్రామానికి చెందిన దామెర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థిని, ప్రస్తుతం నాంపల్లి కస్తూరిబా పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న మంగి రాణి 28 సెకండ్లలో దేశంలోని 29రాష్ట్రాల రాజధానుల పేర్లను,ఆసియా ఖండంలోని49దేశాల రాజధానుల పేర్లు 48 సెకండ్లలో, ఆఫ్రికాఖండంలోని 53దేశాల రాజధానులపేర్లు 53 సెకండ్లలో చెప్పి తన ప్రతిభను చాటింది.ప్రభుత్వ ఉపాధ్యాయుడు,సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ప్రత్యేక శిక్షణలో అనర్గళంగా చెప్పి ప్రతిభ చూపింది.ఈ సందర్భంగా ఆమె ప్రతిభను ప్రోత్సహించడానికి దామెర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు గాదగోని వెంకటేష్‌గౌడ్,కర్నాటి గణేష్‌గౌడ్‌లు మంగి రాణికి 10వేల రూపాయలతోపాటు అభ్యసన పుస్తకాలు,నూతన దస్తులు,అభ్యసన సామాగ్రిని బుధవారం అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు గాదగోని వెంకటేష్‌గౌడ్,కర్నాటిగణేష్‌గౌడ్,మాడుగుల సైదులు,కోఏటి ఎల్లయ్య,చాపల నిరంజన్,చాపల వెంకటేష్,మంగి రవి,పాఠశాల హెచ్ఎం చందా రాజశేఖర్, ఉపాధ్యాయులు యాదయ్య,ఇమామ్,వెంకటరమణ,శ్రీహరి,మహేష్,ఉజ్వల,శ్రవణ్,శిరీష,రవి,సాజిదాబేగం,తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి...



*కొండమల్లేపల్లి,15అక్టోబర్,ప్రభాతవార్త:*
పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యుడు డా.గంధం నాగయ్య అన్నారు.మండలంలోని దోనియాల గ్రామపంచాయతీలో జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధినిరోధక టీకాలు డా.గంధం నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు టీకాలు వేయకపోవడంవల్ల అనారోగ్యానికి గురవుతాయని,గేదెలలో పాల దిగుమతి తగ్గుతుందని తెలిపారు.గాలికుంటువ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం అక్టోబర్ 15నుండి నవంబర్ 14వ తేదీవరకు నిర్వహించడంజరుగుతుందని పశుపోషకులు,రైతులు తప్పని సరిగా టీకాలు వేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ఎస్ఏ పాత్లావత్ నిర్మల,గోపాల మిత్రులు భూతరాజు సైదులు,వెంకటయ్య,దోనియాల పంచాయతీ సెక్రటరీ రావుల కోటేష్,రైతులు గుండాల కొండల్,బాతుక రామకృష్ణ,కల్లు వెంకట్‌రెడ్డి,దాసరి సత్యనారి,గుండాల శీను,అందుగుల రామాంజనేయులు,ఇడమోని సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ పాఠశాలలో పోషణమాసం

*చండూరు,15అక్టోబర్,ప్రభాతవార్త:*
చండూరు మున్సిపాలిటీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న సిడిపివో లావణ్యకుమారి మాట్లాడుతూ పోషణమాసం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పౌష్టికాహారానికి సంబంధించిన పదార్థాలగురించి వివరించారు.ప్రతి రోజు తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్‌లు, ప్రోటీన్స్,విటమిన్స్ ఉండేలా చూసుకోవాలని అన్నారు. చిరుధాన్యాలు, పప్పులు,పాలు, ఆకుకూరలు, గుడ్లు ,పండ్లలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. మిల్లెట్స్ గురించి,వాటివల్ల కలిగే ప్రజనాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపివో వెంకటమ్మ, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాకులు,అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ, అంగన్వాడీ టీచర్లు సునీత,కేదారి,జగదీశ్వరి, అస్మాబేగం, సునీత,విజయనిర్మల,మునిషా.బేగం,సునీత, తదితరులు పాల్గొన్నారు.



# చివరి గింజ వరకు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** రైతులు సాగుచేసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన రిబ్బన్ కట్ చేసి మంగళవారం ప్రారంభించారు. ధాన్యం బస్తాలను కాంటపై తూకం వేశారు. కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమీకంచి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ కు రూ.2389, బీగ్రేడ్ కు రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. ధాన్యంలో తేమశాతం 17కు మించకూడదని, చెత్తా, తాలు, చెదారం లేకుండా ధాన్యాన్ని ఆరబెట్టి తేవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడ సౌకర్యాలు కల్పించడంతో పాటు కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచిం చారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లర్లు దిగుమతి చేసుకునే సమయంలో కొన్ని బస్తాలలోని ధాన్యం సమస్య కారణంగా లారీనే ఆపేసేవారని దీంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తేవన్నారు. ఇలాంటి సమస్యలు రాకుండా కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల గోనెసంచులకు ప్రత్యేక నెంబర్లను వేయాలని సిబ్బందికి సూచించామని, తద్వారా రైతుల విక్రయించిన ధాన్యం మిల్లులో దిగుమతి జరిగే సమయంలో ఏరైతుకు సంబంధించిన ధాన్యం సమస్య ఉందో ఆనెంబర్ ద్వారా గుర్తించి ఇబ్బందులు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులు సాగుచేసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా సకాలంలో డబ్బులు ఖాతాలో జమ అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను మధ్యవర్తులకు అమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. పలు వురు గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని విన్నవించిగా అర్హులైన వారికి రెండో విడతలో మంజూరు చేస్తామని, అర్హులను గుర్తించి వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పెద్దకాపర్తిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఇటీవల ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం నాణ్యతపై అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, సరిపడా టార్పాలిన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఈకార్య క్రమంలో డీసీవో పత్యానాయక్, ఎంపీడీవో జయలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ విజయ, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, సింగిల్విండో ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ ఛైర్మన్ బొంతల అంజిరెడ్డి, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచులు కందిమళ్ల శిశుపాల్ రెడ్డి, జనగాం రవీందర్ గౌడ్, సింగిల్విండో డైరెక్టర్లు పిశాటి భీష్మారెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్, ఎదుళ్ల అజిత్ రెడ్డి, సీఈవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, శారద, ఏఈవోలు కృష్ణకుమారి, వాసు దేవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, నీలకంఠం లింగస్వామి, నాయకులు అంతటి నర్సింహా గౌడ్, పిశాటి మాధవరెడ్డి, అద్దెల లింగారెడ్డి, ఆవుల సుందర్, ఆవుల రమేష్, వలిగొండ సుందర్, మామిడి నగేష్, టేకుల అంజిరెడ్డి, వలిగొండ సోమయ్య, యాకారి లింగస్వామి, ఈరమల్ల దయాకర్, దేశపాక మధుపాల్గొన్నారు.

## తెలంగాణ కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కంభంపాటి సతీష్

**చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా కంభంపాటి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ ఏడుకొండల వెంకటేశం ఆధ్వర్యంలో మంగళవారం నాటికి పాత జిల్లా కమిటీ ని 6 నియోజకవర్గాలు 33 మండలాల కుమ్మర్ల సమక్షంలో రద్దు చేసుకొని నూతన కన్వీనర్ రాధారపు బిక్షపతి, కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా కంభంపాటి సతీష్, నిదానంపల్లి వెంకటస్వామి, చిట్టిమల్ల దశరథ, కంచర్ల రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల ఇంచార్జ్ ఏడుకొండల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతి రావు ఆధ్వర్యంలో కుమ్మరి కుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్ర కుమ్మరులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. సంగం అభివృద్ధి కోసం యువత ముందుకు వచ్చి సహ కరించాలని అన్నారు. కంభంపాటి సతీష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించి నటువంటి రాష్ట్ర నాయకులకు ఆమంచి రాజలింగం, ఏడుకొండల వెంకటేశ్వర్లు, రాధారపు బిక్షపతి, గంగాధర వెంకటేశ్వర్లు, నిమ్మనగోటి లింగయ్య కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో కుమ్మరి కుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి సంఘ అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు.

## అబ్దుల్ కలాం స్ఫూర్తితో చదవాలి

**ఆచార్య పిల్లలమర్రి రాములు ....**

**ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 15** పేదరికాన్ని విద్యతో జయించవచ్చునని, ఉన్నతమైన కలజ్ఞానాన్ని సముపార్జన,నిరంతరం శ్రమ,పట్టుదల అనే నాలుగు నియమాలను అనుసరిస్తే ప్రతివిద్యార్థి అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చు ననేది భారత రత్న ,మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జీవితం నుంచి మనం నేర్చుకోవాలని కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ తెలుగు శాఖాధిపతి ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు. ఈ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ లో జరిగిన స్వర్ణపతకాల ప్రదానం ప్రపంచ విద్యార్థుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరై ఆచార్య పిల్లలమర్రి రాములు ప్రసంగించారు.నకిరేకల్ ప్రాంతం ప్రతిభావంతులకు, ప్రగతిశీల భావజాలానికి పుట్టినిల్లు అని,ఇక్కడ డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నకిరేకల్ జ్ఞానధారను ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్ర రాజధాని లోని కళాశాలలతో పోటీపడుతూ ఇక్కడిఅధ్యాపకులు బోధనాకార్యక్రమం నిర్వహిస్తున్నారని విద్యార్థులు నకిరేకల్ డిగ్రీ కళాశాల సేవలను మరింత బాగా వినియోగించుకోవాలని పిల్లలమర్రి రాములు అన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధి కారి డా.జి. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు కళాశాలలో దాతల సహకారంతో మూడు గోల్డ మెడల్స్ ఇవ్వడం అభినందనీయమని, ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట ప్రధానాచార్యులు ఆచార్య రహత్ ఖానం మాట్లాడుతూ గ్రామీణ మహిళావిద్యార్థినులు వివక్షను ఎదిరించి ఉద్యోగం వచ్చేంతవరకు చదువును కొనసాగించాలని,ఎన్.జి.కళాశాల ప్రధానాచార్యులు డా.ఎస్.ఉపేందర్ మాట్లాడుతూ నకిరేకల్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ్ సహకారాలు అందిస్తామన్నారు. స్వర్ణపతక దాతలు నోముల గోవింద రాజులు,బెల్లి నాగరాజు యాదవ్, చౌగాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకే కళాశాలలో స్వర్ణపతకాల స్థాపనకు ముందుకచ్చామన్నారు.కార్యక్రమానికి విద్యార్థినులు కీర్తన నందిని అనసంధానకర్తలుగా వ్యవహరించగా,కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ శ్రీనివాసాచారి, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్, హరిత, మధుసూదన్ రెడ్డి,శంకర్,రవీందర్, నర్సింహా చారి, శివశంకర్, ఉపేందర్, సుభాషిణి,కార్యాలయ సిబ్బంది వెంకన్న, సుదర్శన్, కార్తీక్, విద్యార్థినీ విద్యార్థులు,పుర ప్రముఖులు డా.సూర్యకుమార్, ఎస్ వి రావు, పరమేశ్ యాదవ్, బత్తిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు. దాతలు కళాశాల బి.ఏ, బి.కాం, బియస్సీ టాపర్స్ లోకేశ్,మాధవి,భవాని లకు గోల్డ్ మెడల్స్ అందించి ఒక్కొక్కరికి రూ.4,116/ నగదును అతిథుల చేతుల మీదుగా అందించారు.






## 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాది**



**చిట్యాల రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (బీసీఐకాస) బంద్ ఫర్ జస్టిస్ పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకముందు ఎన్నికలు నిర్వహించకూడదని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు సాధించే వరకు జరిగే ప్రతి పోరాటంలో సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలన్నారు. బంద్‌లో పాల్గొనని, ప్రజల హక్కుల కోసం నిలబడని ఏ పార్టీకైనా రాబోయే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్ గా రాధారపు బిక్షపతి

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 15**





తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం(టీ ర్ కే స్) నల్లగొండ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశము ధర్వేశిపురం లోని సదాశివ ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ సమావేశమునకు జిల్లాలోని 33 మండలాలు ఆరు నియోజకవర్గాల ప్రతినిధులు హాజరైనారు. వీరు అందరూ కలిసి తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ గా నార్కట్పల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, విద్యావేత్త అయిన రాధారపు బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్ గా గంగాధరి వెంకటేశ్వర్లు మరో పదిమంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, జిల్లా నాయకులు నిమ్మన గోటి లింగయ్య, ఆమంచి విజయ్ కుమార్, చిట్టి మల్ల దశరథ ,బొడ్డుపల్లి రమేష్, ఎలిజాల వెంకన్న, బత్తుల కృష్ణయ్య, నిమ్మనగోటి వెంకన్న, నిదానపల్లి వెంకటస్వామి, కంభంపాటి సతీష్, తాడూరి చంద్రం, ఎగిరే శెట్టి అనిత, చిలువేరు సత్తయ్య, నిమ్మనగోటి శ్యాంప్రసాద్, కంచర్ల రాము, ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీయూ డిగ్రీ I, 3, 5 సెమిస్టర్ ల పరీక్ష ఫీజు చెల్లింపునకు ఆఖరు తేదీ

**నార్కట్పల్లి ప్రభాతవార్త**

అక్టోబర్ 15 మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని బిఏ, బిఎస్సి, బీకాం, బీబీఏ అభ్యసిస్తున్న ఒకటి, మూడు, ఐదు సెమిస్టర్ల విద్యార్థులు తమ పరీక్ష ఫీజులను అక్టోబర్ 25 లోగా ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా చెల్లించవచ్చునని సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి తెలిపారు. 100 రూపాయల ఆలస్య రుసుముతో అక్టోబర్ 27 లోగా చెల్లించవచ్చునని ఆయన తెలిపారు..

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబరు 15 :** ఈ ఖరీఫ్ ధాన్యం కనుగోలులో ఎలాంటి ఇబ్బందు లు లేకుండా చూడాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర , ఇతర ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం ఆదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు 375 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ఇప్పటికే అన్ని కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని పంపించామని, ఇంకా మరో 25 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకునెందుకు అవకాశం ఉందని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించే విషయంలో లారీల సమస్య తలెత్తకుండా చూడాలని, మిల్లుల వద్ద అన్లోడింగ్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్లు ,అలాగే తేమ కొలిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాలని , నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. మండల స్థాయిలో ఐకెపి కేంద్రాలకు సంబంధించి ఏపీవోలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. హార్వెస్టర్ల వివరాలను సైతం సేకరించాల్సిందిగా ఆయన ట్రాన్స్పోర్ట్ ,పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించేందుకు ముందుగా 40 లారీలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అంతక ముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం ఆల్ టైం రికార్డ్ సాధించిందని, ఈ వానాకాలం 148.3 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రానుందని తెలిపారు.ఈ ఖరీఫ్ లో పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని, అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని, ప్రత్యేకించి ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎక్కడ రవాణా సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా అవగాహన కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మేందుకు నిరీక్షించే పరిస్థితి తీసుకు రావద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ఈ విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని, రైతులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. గత యసంగిలో అధికారులు, మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమన్వయంతో సత్ఫలితాలను సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు ధాన్యం సేకరణను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా 2025 26 ఖరీఫ్ ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యంతో పాటు, పత్తి, మొక్కజొన్న, సోయా పంటల సేకరణ పై కూడా దృష్టి సారించాలని అన్నారు. అదనపు ఎస్పీ రమేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ ,జిల్లా సహకార అధికారి పత్యానాయక్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, తదితరులు హాజరయ్యారు.

# పోషకాహారంతో రక్తహీనత దూరం

### నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల



**నల్గొండ అక్టోబర్ 15, ప్రభాతవార్త:** గర్భిణులు, బాలింతలతో పాటుగా అయిదేళ్ల లోపు చిన్నారులకు పోషకాహారం అందించడం వల్ల వారితో రక్తహీనతను దూరం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగాతీర్చిదిద్దవచ్చని నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో పానగల్, చర్లపల్లి, గొల్లగూడ సెక్టాలలోని గర్భిణీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుతున్న మానవ జీవన క్రమంలో ఆహారం పట్ల సమతుల్యత పాటించడంపై ఎవరికి తగిన అవగాహన లేకపోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పోషణ మాహ్ కార్యక్రమం ద్వారా చక్కటి అవగాహన అందుతుందని, కాబోయే తల్లులు మంచి పోషకాహారం తీసుకుంటూ అనీమియా బారిన పడకుండా ఆహ్లాదకరమైన పరిస్థితులు కల్పించుకోవాలని చెప్పారు. గర్భిణీలు, పాలు ఇచ్చే తల్లులు, మహిళలు పూర్తి స్థాయిలో పోషకాలు అంటే ఆహారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టి రేపటి రాబోయే రోజుల్లో బావిభారత పౌరులు అవుతారని పేర్కొన్నారు. గర్భిణీలు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోదక శక్తి పెరుగడంతోపాటు రక్తహీనత, శక్తి, మాంసకృతుల లోపం, అయోడిన్, విటమిన్, ఏ, బీ లోపాలకు గురి కారన్నారు. పౌష్టికాహారం లోపం వల్ల బరువు తక్కువగా ఉండటం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలతోపాటు శ్వాస తీసుకోవడం, గుండె కదలికలు, బుద్ధి మాంద్యం, మృత జననాలు, పిల్లల మరణాలు, పురిటి మరణాలు సంబవిస్తాయని తెలిపారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు, ధాన్యాలు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు లక్ష్మమ్మ, పార్వతి, సరస్వతి, అంగన్వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, అనిత, సరిత, భాగ్యలక్ష్మి, రజిత, సునంద, సావిత్రమ్మ, ప్రకృతాంబ, రాజేశ్వరి, పద్మ, భారతి ఆశ వర్కర్లు, గర్భినీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యాన్ని అమ్ముతున్న ఎస్సీ(ఏ) హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి

### తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించాలి ..

### ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్

**నల్లగొండ, ప్రభాత వార్త అక్టోబరు 15 :** హాస్టల్ విద్యార్థుల కు సంబంధించిన బియ్యాన్ని విక్రయిస్తున్న హాస్టల్ వార్డెన్ వెంటనే సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్,ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. దొడ్డి కోమరయ్య భవనంలో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ పట్టణ కేంద్రంలో ఎస్సీ (ఏ)సంక్షేమ హాస్టళ్ళ వార్డెన్ నర్సయ్య అవినీతి అక్రమాల పై సాంఘిక సంక్షేమ కార్యాలయం అధికారి స్పందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో వుండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉద్దేశంతో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పేద మధ్య తరగతి దళిత విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఎస్సీ సంక్షేమ హాస్టల్లోకి వచ్చే బియ్యాన్ని, ఇతర సామాగ్రిలను బహిరంగ మార్కెట్లోకి అమ్మడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.ఇదేఅదునగా నల్గొండ పట్టణంలో ఎస్సీ ఏ హాస్టల్ వసతిలో అధికారి దళిత విద్యార్థుల నోటికాడి బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ విద్యార్థులకు దొరకడం జరిగిందనీ, ఇదేమిటి అన్ని ప్రశ్నించిన హాస్టల్ విద్యార్థులను అంతు చూస్తామని చెప్పి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై విచారణ జరిపించి ఎస్సీ(ఎ) సంక్షేమహస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి సంబంధిత శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొరారు.లేని పక్షంలో సంఘం ఆద్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




# రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేయాలి.



**దేవరకొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నిర్వహించిన ..సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ కార్యక్రమంలో ఏఐసిసి సెక్రటరీ, పరిశీలకులు బిశ్వాత్ రాజా మహతి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుల ఎన్నికపై పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలోపేతమవుతోందని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ అభ్యర్థులకు టికెట్లకు సిఫారసు చేసే అధికారం డీసీసీలకే ఉంటుందని వెల్లడించారు.ఈ ప్రక్రియతో మండల, గ్రామ పార్టీ నాయకులకు కీలక అధికారాలు అప్పగిస్తారని వివరించారు.ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైందని, పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరించి ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనేలా అభియాన్ కార్యాచరతో ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలకై పార్లమెంట్లో చట్టం చేయాలి

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 15 :**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42!! రిజర్వేషన్లు అమలు కొరకు పార్లమెంటులో చట్టం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు నల్లగొండలోని స్థానిక సుభాష్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిపేందుకు కృషి చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి, గవర్నర్ల పేరుతో పార్లమెంటులో చట్టం చేయకుండా బీసీల జీవితాలను నాశనం చేసే చర్యలకు పాల్పడడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజకీయాలకతీతంగా సామాజిక న్యాయం కొరకు సమాజంలో సగభాగం ఉన్న ప్రజల హక్కుల కొరకు జరుగుతున్న పోరులో అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. గీత పని వాళ్ళ సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరస్వామి మాట్లాడుతూ 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18 నాడు రాష్ట్ర బంద్ లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వం వైఖరిని ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి , శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, బరిగల వెంకటేష్ , ఎండి యూసఫ్, ఎం. నందం, సుజాత, విజయ, మాధవి, నారాయణ, దశరథ, రామకోటి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిరక్ష్యం కారణంగానే రైతులు తీవ్రంగా నష్టపోయారు

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

*రామన్నపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్య ధోరణి కారణంగానే రైతులు తీవ్రంగా నష్టపోయారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. పండించిన పంట కొనుగోలు చేయక నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులకు కావలసిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేయడంలో తీవ్ర నిరక్ష్యం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాజకీయాలు చేయడం తప్ప రైతుల బాధలు పట్టించుకునే పరిస్థితిలో లేడని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో సీజన్ మొదలయ్యే ముందే రైతులకు కావలసిన వనరులు సమకూర్చుకునే సౌకర్యం ఉండేదని, అధికారులు మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి కొనుగోలులో లోటుపాట్లు లేకుండా చూసేవారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్దతు ధర ఇవ్వకుండా రైతులను నష్టపరిచేలా చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకుల సహకారంతో కమిషన్ల పేరుతో మిల్లర్లు రైతుల నుండి దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం రైతులకు 2,300 మద్దతు ధర ఇస్తే మిల్లర్లు మాత్రం రైతులకు 1500 మాత్రమే ఇస్తున్నారని అయినా



ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇలాంటి విధానాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని స్పష్టం చేశారు. అలాగే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీలా దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, వేమవరం సుధీర్ బాబు, గొరిగె నరసింహ, జిల్లా నాయకులు బద్దుల రమేష్ ,ఎస్ కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, బొడ్డు అలయ్య, లవణం రాము, దండుగల సమ్మయ్య, ఎండి అజాజ్, ఆవుల శ్రీధర్, గద్దాసు విక్రమ్, రాస వెంకటేశ్వర్లు, బుర్ర శ్రీశైలం, లవణం ఉపేందర్, ఎండి మోసాబ్, నల్ల సైదులు ,ఎండి అంజాద్ ,వంగాల బాబు, గట్టు నరేష్, గణేష్, కలీం ,యాదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## బిజెపిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పికొట్టాలి

**:సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

*రామన్నపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

బీసీ రిజర్వేషన్లను అమలు కాకుండా కుట్ర చేస్తున్న బిజెపి అవకాశవాద వైఖరిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో బుధవారం జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి పంపి నెలలు గడుస్తున్నా వాటిని ఆమోదించకుండా ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తూ ఎన్నికలను గందరగోళపరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపినా గవర్నర్ ఎందుకు సంతకం పెట్టలేదో రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలని, గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని విమర్శించారు. బిజెపి గత కాలం నుండి రిజర్వేషన్లకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో జరిగే రాజకీయ నాటకీయ పరిణామాలకు బిజెపినే కారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్ష పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరిపి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని లేని పక్షంలో




సిపిఎం ఆధ్వర్యంలో ఢిల్లీ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్ భావంలపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, గాదె నరేందర్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, ఎండి రషీద్, మేడి గణేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానకొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి జితేందర్, కునూరు మల్లేశం,గుండాల ప్రసాద్, బొడిగె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా గొట్టిపాముల బాబురావు

*భువనగిరి రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త*



: భువనగిరి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది గొట్టిపాముల బాబురావు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బాబురావు మాట్లాడుతూ జిల్లాలో బీసీ కుల సంఘాలను ఐక్యం చేస్తూ బీసీల హక్కులను సాధించుడమే ఏకైక లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని దీనికి బీసీలంతా కలిసికట్టుగా సహకరించాలని కోరారు. రాష్ట్రంలో 65 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే విధంగా జిల్లాలో అన్ని కుల సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.జిల్లాలోని అన్ని మండలాలతోపాటు గ్రామాలకు నూతన కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా బీసీ సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, మాటూరు అశోక్, రాష్ట్ర యూత్ సెక్రెటరీ గూడూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నివేదికలను సిద్ధం చేయాలి

*భువనగిరి, అక్టోబర్ ప్రభాతవార్త*



గనులు, క్వారీల మంజూరీకి అవసరమైన పర్యావరణ అనుమతులు మంజూరు చేయడంలో కీలకమైన జిల్లా సర్వే నివేదిక సిద్ధం చేయడానికి జిల్లా స్థాయి సంకలన కమిటీ సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు అధ్యక్షతన కలెక్టరేట్‌లో జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థ కు సమర్పించాల్సిన నివేదిక అత్యంత కీలకమని, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సంబంధిత శాఖలు అవసరమైన వివరాలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ హనుమంత్ రావు ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలను సూచించారు.జిల్లాకు సంబంధించిన సాధారణ సమాచారం, భూ వినియోగ వివరాలు అందజేయాలన్నా రు.జిల్లాలో ఉన్న గనులు, క్వారీలు, ఖనిజ నిల్వలు, గత మూడు సంవత్సరాల ఖనిజ ఆదాయం వివరాలు ఇవ్వాలన్నారు.జిల్లాలో ఇసుక వనరులు, రవాణా లభ్యతపై సమగ్ర సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు.పర్యావరణ సున్నిత ప్రాంతాలు, అడవులు, నదులు, వాగులు, ప్రవాహాలు, పూడికతీత ప్రాంతాల వివరాలు సమర్పించాలని, ప్రవాహ వ్యవస్థల వర్గీకరణ, నీటి వనరుల పటాలు అందించాలని,జనాభా లెక్కలు , సంబంధిత గణాంకాలను సమగ్రంగా అందించాలన్నా రు.ఈ సందర్భంగా జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకుడు డా. జి. విజయకుమార్ మాట్లాడుతూ, జిల్లా సర్వే నివేదిక రూపకల్పన ఉద్దేశ్యం ప్రాముఖ్యతను వివరించారు. ఈ నివేదిక రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయనానికి రిఫరెన్స్ మాన్యువల్‌గాఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వీరారెడ్డి, వివిధ శాఖల అధికారులు, పర్యావరణ విభాగ ప్రతినిధులు పాల్గొన్నారు.




## రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

*రామన్నపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*



రిజర్వేషన్లపై కేంద్రం ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని రామన్నపేట మండల సిపిఐ పార్టీ, బీసీ హక్కుల సాధన సమితి మండల కమిటి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, పార్టీ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి దాన్ని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఆపడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. గవర్నర్ వద్ద ఉన్న బిసి బిల్లు పాస్ అవ్వకుండా చేసి,ఇప్పుడు హైకోర్టులో స్టే విధించినా బిజెపి ఎలాంటి ఉలుకుపలుకూ లేకుండా బీసిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ సీనియర్ నాయకులు వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, భగవంతం, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, రచ్చ దయాకర్, ఊట్కూరి కృష్ణ, పెండెం రవీందర్ , సల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

## పౌష్టికాహార విలువలను అందించాలి

*అడ్డగూడూరు, అక్టోబర్ 15 ప్రభాత వార్త:*



పౌష్టికాహార విలువలను భవిష్యత్ తరాలకు అందించాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.అనంతరం చిర్రగూడూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని సూచించారు. ఏదైనా తప్పిదాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని కొనుగోలు కేంద్రాల సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మాధురమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ విమల, పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చంద్రయ్య, ఎంపీడీవో శంకరయ్య, వైద్యాధికారి భార్గవి, విద్యాధికారి సబిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విద్యాసాగర్, సోమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, నాయకులు ఇటికాల చిరంజీవి, పాశం సత్యనారాయణ, కేసరపు శ్రీనివాసరెడ్డి, బాలెంల సైదులు, చిత్తలూరి సోమనారాయణ, మందుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





# వ్యాధుల బారిన పడకుండా పశుసంపదను కాపాడుకోవాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్.

మిర్యాలగూడ. అక్టోబర్ 15 ప్రభాతవార్త:



రైతులకు వ్యవసాయం తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన పశుసంపదతో పొందే అదనపు ఫల సహాయం కొరకు పశువులను రోగాల నుండిరక్షి ంచుకునేందుకు టీకా కరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని యాదగిరి పల్లి పశు వైద్యశాల ఆవరణలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకునేందుకు వారికి అవగాహన కల్పించేందుకు రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించి రైతులకు ఉపయోగపడేలా అవగాహన కల్పించాలన్నారు. పశు సంపద పరిరక్షణ వల్ల పాడి పరిశ్రమతో పాటు సేంద్రియ ఎరువుల వినియోగం పెంచుకొని రసాయన ఎరువులనుతగ్గించి తద్వారా భూసారాన్ని పరిరక్షి ంచుకోవడంతో పాటు ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను పండించుకోవచ్చన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ పశుసంపద పరిరక్షణలో రైతులను చైతన్యపరిచి వ్యాధుల నివారణ బారి న పడకుండా పశువుల ను కాపాడుకోవాలన్నారు. జిల్లా పశు వైద్య, అసోసియేషన్ వర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న ప్రతి పశువుకు టీకాలు వేసేలా చర్యలు తీసుకుని గాలికుంటు వ్యాధిని పూర్తిగా నివారించాలాన్నారు. అనం తరం పశు వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ, నిడమనూరు పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఎం శంకర్ రావు, జాలకంటి వెంకట్ రెడ్డి, పశు వైద్యులు నాయిని దుర్గా రమాదేవి, డాక్టర్ జ్ఞానేంద్రప్రసాద్, నాయిని దుర్గా రమా దేవి, ఎం సందీప్, చందూరి నాగేంద్ర, నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, జంగిలి లింగయ్య, వెంకన్న,నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి, పారా సిబ్బంది చిరంజీవి, జానీ పాషా, కృష్ణ, శ్రీకాంత్,నాగేందర్, రమ్య, గోపాల మిత్రులు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, సందీప్,విజయ్, పంచాయతీ కార్యదర్శి విజయ్ విజయ్ కుమార్ తదితరులున్నారు.

# సామాజిక అణచివేతకు నిరసనగా ఉద్యమించాలి

ఎం సిపిఐ(యు).

మిర్యాలగూడ. అక్టోబర్ 15 ప్రభాతవార్త:



ఆర్ఎస్ఎస్ నియంత్రణలో బిజెపీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సామాజిక అణిచివేత కు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఎం సిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. బుధవారం కమ్యూనిస్టు సమన్వయ కమిటీ సంయుక్తకేంద్ర కమిటీ సమావేశాలు మహారాష్ట్ర థానే జిల్లా బి బాడీ తాలూకా గణేష్ పురిలో జరిగిన సందర్భంగా దేశవ్యాప్తంగా సామాజిక వివక్షతకు, లింగ వివక్షతకు వ్యతిరేకంగా నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వస్కు ల సైదమ్మ, సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ లతో కలిసి ఆయన మాట్లాడుతూ దేశంలో బలపడుతున్న ఫ్యాసిస్టు మనువాదం వల్లనే సామాజిక అణిచివేత తీవ్రంగా మారుతుందని దానిలో భాగంగానే సుప్రీంకోర్టు సిజెఐ ఆర్ గవాయి పై చెప్పుతో దాడి పెట్టడం హరియానాలో సామాజిక వివక్షత కారణంగా దళిత ఐపీఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం, ఒరిస్సాలో దళిత మహిళ సజీవ దహనం, ఆంధ్రప్రదేశ్ లో సబ్ ఇన్స్పెక్టర్ విష్ణుమూర్తి ఆత్మహత్య, గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో తెలంగాణలోని ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో సామాజిక బహిష్కరణలు దాడులు పరువు హత్యలు పరంపర కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, భరత్, జ్యోతి, కమలమ్మ, లాలు, మచ్చ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకహారంపై అవగాహన కార్యక్రమం

సీడీపీఓ చంద్రకళ



మాడుగులపల్లి, అక్టోబర్ 15ప్రభాతవార్త

పోషణామాసంలో భాగంగా మండల కేంద్రంలో,అంగన్వాడీ టీచర్లు,గర్భిణీలు,బాలింతలు కిషోర బాలికాలతో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోషకాహారం,వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత వంటి మొదలగు అంశాలపై విద్యార్థులకు, బాలింతలకు, గర్భిణీ లకు అవగాహన కల్పించిన సీడీపీఓ చంద్రకళ. కార్యక్రమం లో తహసీల్దార్ సరోజపావని,డీటీ కత్తుల సైదయ్య,ఎంఈఓ సీఎచ్ వెంకటమ్మ ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి,ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి ,, నాగమణి అంగన్వాడీ టీచర్లు, బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులను ఆదరించాలి

మిర్యాలగూడ. అక్టోబర్ 15 ప్రభాతవార్త



వికలాంగులను మానవతా దృక్పథం తో ఆదరించాలని సామాజిక వేత్త ప్రణతి అన్నారు. బుధవారం తన స్నేహితురాలు పుష్ప వెంకట్ రెడ్డి దంపతుల కుమార్తె నవ్య పుట్టినరోజు వేడుకలను ఆశాజ్యోతి మానసిక వికలాంగుల ఆశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ విద్యార్థులకు పాలు పండ్లు పంపిణీ చేసి 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాతనబోయిన వెంకటయ్య, మంగ, ఆశాజ్యోతి పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలు ఈకేవైసీ చేసుకోవాలి

మాడుగులపల్లి, అక్టోబర్ 15ప్రభాతవార్త

మండలం వ్యాప్తంగా, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద,జాబ్ కార్డు కలిగిన కూలీలలో, బోగస్ మస్టర్లకు అడ్డుకట్ట వేసేందుకు, గిట్టుబాటు కూలీ అందేందుకు ఆయా గ్రామాలలో పనిచేస్తున్న కూలీలు, ఈకేవైసీ చేయించు కోవాలని, లేని పక్షం లో కూలీ డబ్బులు అకౌంట్ లో జమ కావడం లో ఇబ్బందులు తలెత్తుత్తకుండా ఉండేందుకు ఈకేవైసీ చేసుకోవాలని,ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# స్కూల్ బస్సుల ఆకస్మిక తనిఖీ

మిర్యాలగూడ. అక్టోబర్ 15 ప్రభాతవార్త



ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తరలింపు కోసం వినియోగిస్తున్న బస్సులు, ఆటోల నిర్వహణలో పూర్తి జాగ్రత్తలు పాటించాలని మిర్యాలగూడ ఎం వీ ఐ చంద్ర శేఖర్ గౌడ్ ఆదేశించారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం లోని పలు స్కూల్ బస్సులను నల్గొండ డీటీసీ లావణ్యతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు స్కూల్ బస్సుల్లో అటెండర్లు లేకపోవడం, సీట్ల కి మించి అధిక సంఖ్యలో విద్యార్థుల తరలింపు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఫైర్ సేఫ్టీ సిలిండర్ లేని 9 బస్సులపై కేసులు నమోదు చేశారు. అనంతరం విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థుల తరలింపులో విద్యా సంస్థల యజమానులు రవాణా శాఖ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి బస్సులో ప్రాక్సిమిటీ మిర్రర్ ఏర్పాటు చేయాలని, అటెండర్ ని అందుబాటులో ఉంచాలన్నారు. నిబంధనలు పాటించని వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన తనిఖీల్లో ఏఎంవిఐలు సోనిప్రియ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సలీమా ముందుకు రావడం అభినందనీయం

మిర్యాలగూడ అక్టోబర్ 15 ప్రభాతవా



మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి ప్రాథమిక పాఠశాల కు ఇటీవల పదోన్నతి పై వచ్చిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు ఎస్ కే సలీమా పాఠశాలకు 20 వేల విలువ గల టీవీని బహుకరించారు. విద్యార్థులకు సులభంగా బోధించడానికి డిజిటల్ తరగతి మాదిరిగా తరగతి గదులను మార్చాల్సిన సమయంలో సొంత ఖర్చులతో సమకూర్చడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లావూరి బాలు మాట్లాడుతూ విద్యార్థుల డిజిటల్ విద్య కోసం ప్రధానోపాధ్యాయురాలు సలీమా ముందుకు వచ్చి టీవీ బహుకరించడం అభినందనీయమన్నారు. ఎంపీపీ ఎస్ ఉట్లపల్లి పాఠశాలను బుధవారం సందర్శించి టీవీను ప్రారంభించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల హాజరు పెంచుటకు, వారి అభివృద్ధికి సహకరిస్తున్న హెచ్ఎం సలీమా సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ భవన్ వసతులు మెరుగు పర్చాలి

మిర్యాలగూడ.అక్టోబర్ 15 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం లో నిర్మించిన బీసీ భవన్ లో వసతులు మెరుగు పర్చాలని బీసీ జేఏసీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. మహాత్మ జ్యోతిబా పూలే భవనంలో అదనపు ద్వారం ఏర్పాటు, సీలింగ్, టాయిలెట్ ల నిర్మాణం తదితర అసంపూర్తి పనులు తక్షణమే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ దాసరాజు జయరాజు, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు కోల సైదులు, నల్లగంతుల నాగభూషణం, చిలుకూరి శ్యామ్, మహమ్మద్ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి.



నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త

జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు డిమాండ్ చేశారు, బుధవారం నేరేడుచర్ల లోని ప్రధాన కూడలి వద్బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బుట్టం మాధవరెడ్డి హైకోర్టులో వేసిన పిల్ ప్రతులను దగ్ధం చేసిన సందర్భంగా మాట్లాడుతూస్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ శాసనసభలో ఏకగ్రీవంగా బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపితే అక్కడ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ బిల్లులు ఆమోదించకుండా బీసీలకు ద్రోహం చేసి చరిత్రలో బీసీల ద్రోహిగా బిజెపి మిగిలిపోయిందని అన్నారు,జనాభాలో 92 శాతం గా ఉన్న బీసీ ఎస్ సి,ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కేటాయిస్తూ కేవలం 8 శాతం ఉన్న అగ్రవర్ణాల వారికి 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించడం ఏమిటి అని ప్రశ్నించారు, 56 శాతం ఉన్న బీసీలకు ఉద్యోగాలలో కేవలం ఏడు శాతం మాత్రమే వాటా దక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలకు న్యాయం జరగాలంటే కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారును గద్దె దించాలని దీనికి ప్రతి బీసీ కూడా నడుము బిగించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య డి.ఎస్.పి నాయకులు అవిరేండ్ల నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య యడవెల్లి అరుణ్ కుమార్ , జిలకర రామస్వామి, నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ ముత్యాల భాస్కర్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, బత్తిని శ్రీనివాస్ తాళ్ల వెంకన్న కేతవరపు రాంప్రసాద్ మొగరాల సత్యనారాయణ యరమాద శేఖర్, సాయి చరణ్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాపర్తి శ్రీను పిల్లల మర్రి పుల్లారావు, మూసి ఒడ్డు సింగారం మాజీ సర్పంచి సురభి సైదులు పాల్గొన్నారు

# బాలికల సంరక్షణ లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల పాత్ర కీలకం

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 15, ప్రభాత వార్త:



బాలికల విద్యార్థినుల సంక్షేమం రక్షణలో తల్లి దండ్రులు ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలక మని ఎంఈఓ భూక్యా సైదా నాయక్, ఇంచార్జ్ హెచ్ఎం శ్రీదేవి లు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్కూలు టీచర్స్ ట్రైనింగ్ లో యోగిత రానా యొక్క ఆదేశాలు మేరకు రెండు రోజుల చైల్డ్ సేఫ్టీ !! యాం టీ ట్రాఫికింగ్ శిక్షణ కార్యక్రమం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో ముఖ్య అతిథిలు గా ఎంఈఓ భూక్య సైదా నాయక్ ఇంచార్జ్ హెచ్ఎం శ్రీదేవి లు హాజరై మాట్లా డుతూ దేశ భవిషత్ ను శాసించే స్థాయికి ఆడ పిల్లలు మరింతగా ఎదగాలని అందు కోసం ఉపాధ్యాయులు వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కానీ నేడు దురదృష్టవశా త్తు కొంత మంది అసాంఘీ క కార్య కలాపాలకు ఆడపిల్లలను బలి చేస్తూ వారి జీవితా లతో చెలగాటమాడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ల్లో చదువు తో పాటు మానవ తా విలువలు కూడా నేర్పించాలని, మైనర్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, శరీర పెరుగుదల, మార్పు లు,వాటి పర్యావసనాల గురించి తల్లిదండ్రుల తో పాటు మహిళా ఉపాధ్యా యులు ప్రత్యేక చొరవ తీసుకొని అవగాహన కల్పించాలన్నారు.అలాగే బాల్య వివాహాలను నిరోధించ డంతోపాటు లైంగిక దాడి బాధితులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను, వారి కున్న రక్షణలను వివ రించారు. ప్రజ్వల్ ఎన్జీవో రిసోర్స్ పర్సన్స్ భూపాల్, అనిల్ కుమార్ లు మాట్లాడుతూ సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా వ్యాప్తి చెందుతున్న ఒక నేరపూరి త చర్య అని మొబైల్ అనేది నిత్య జీవితం లో భాగకావడంతో దాని వల్ల జరిగే నష్టాలను విద్యార్థిను లకు వివరించాలన్నారు. సోషల్ మీడియా ద్వారా వారికి ప్రత్యేకమైన అవగా హన చైతన్యం కల్పించి అందరం వారికి రక్షణగా నిలబడాలన్నారు. పిల్లలు ఏదైనా తమకు ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098, 100, 181, 1930 లాంటి టోల్ ఫ్రీ నంబర్స్ కు కాల్ చేసి రక్షణ పొందే అవకాశం ఉందని తెలపాలన్నారు.అలాగే బాల బాలికల ఉన్న రక్షణ చట్టాలపై అవగాహన భార తీయ న్యాయ సంహిత, ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రీవెన్షన్ యాక్ట్, ప్రీవెన్షన్ అఫ్ చిల్డ్రన్స్ ఫ్రమ్ సెక్సు వల్ ఆఫన్స్ యాక్ట్, జూవినల్ జస్టిస్ యాక్ట్ ల గురించి చక్కగా వివరించి అవగాహన కలిగించారు. అలాగే ఈ శిక్షణలో భాగంగా మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపా రం ఎలా జరుగుతుంది, బాధి తురాలి పైన ఉండే ప్రభావా లు, సైబర్ అదారిత అక్రమ రవాణా గురించి లఘు చిత్రాల ప్రదర్శన, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, గ్రూప్ డిస్కషన్ ద్వారా వివరించారు ఈ శిక్షణ కార్యక్రమం లో హుజూర్ నగర్ డివిజన్ హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొ న్నారు

## విధ్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

మేళ్ళచెర్వు అక్టోబర్ 15 ప్రభాత వా

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యా కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రపంచ విధ్యార్థుల దినోత్సవం కార్యక్రమాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. చదువుతో పాటు క్రీడలు నేర్పించాలని సభ్యత, సంస్కారం, క్రమశిక్షణ, మర్యాద లక్షణములను నేర్పించాలని అన్నారు. విధ్యార్థులు ప్రతిరోజు సెల్ఫోన్లకు అలవాటు పడటం మంచిది కాదని అన్నారు. విధ్యార్థులు సెల్ఫోన్లను దూరంగా ఉంచాలని కోరారు విధ్యాభివృద్ధి గురించి పాఠశాలల అభివృద్ధి గురించి సుధీర్గంగా వివరించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గల పాఠశాలల్లో ప్రపంచ విధ్యార్థుల దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమాలలో పొనగండ్ల నారపరెడ్డి, భూక్యా రాములు నాయక్, షేకు ఫాతిమాబేగం, గంప అనిల్కుమార్తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కూల్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారుల పోషక ఆహారంపై శ్రద్ధ చూపాలి

మేళ్ళచెర్వు అక్టోబర్ 15 ప్రభాత వా

మ్తండల కేంద్రమైన మేళ్ళచెర్వులో బుధవారం జరిగిన పోషణ మాసం కార్యక్రమాలలో ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్లు దేవిశెట్టి రమణ, హభిభునీస మాట్లాడుతూ చిన్నారుల పోషక ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. ఆరోగ్య కరమైన పోషక విలువలుగల వంటకాలను స్థానిక ఉత్పత్తులను బొమ్మలతో ఆటపాటలతో పోషక ఆహార పదార్థాల వల్ల కలిగే ప్రయోజనాలను ఆవగాహన కల్పించారు. కిషోర్ బాల బాలికలకు రక్త పరీక్షలు చేయించాలని, హిమో గ్లోబిన్ శాతం చూపించాలని చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రతి రోజు శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాలలో అంగన్ వాడి కేంద్రాల టీచర్లు, ఆయాలు, చిన్నారులు గర్భినీలు, బాలింతలు పాల్గొన్నారు.

## 18న బందుకు సంపూర్ణ మద్దతు

గరిడేపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

:బిసి జెఏసి చేపట్టిన బంద్ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు అందిస్తుందని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు తెలిపారు. బుధవారం జరిగిన సంఘ సమావేశంలో మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ బీసీ జేఏసీ బంద్ పర్ జస్టిస్ పేరుతో 18న తలపెట్టిన రాష్ట్ర బందుకు సంపూర్ణ మతతు ఉంటుందని తెలిపారు. బీసీలకు 42!! రిజర్వేషన్ అమలకు వ్యతిరేకంగా ఉన్న బిజెపిని గద్దె దించాలని పిలుపునిచ్చారు. బిసి బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని,. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవో తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్లు అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని దీనికి ప్రధాన కారణం బిజెపి ప్రభుత్వమేనని ఆరోపించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలనిడిమాండ్ చేశారు. బిజెపి కులతత్వ మతోన్మాద పార్టీ కావడంతో కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని మనోధర్మ శాస్త్రాన్నిఅమలు చేయాలని కోరుతుందని ఆరోపిం చారు. బీసీల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదవ షెడ్యూల్లో చచ్చేం దుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. కేంద్రంలో అధికారంలో బిజెపి ఉండటం కారణంగానే రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బీసీలకు 42!! రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపిని భూస్థాపితం చేయాలని అన్నారు. కార్యక్రమంలో మెండే లింగరాజు, నరేష్, హలీం, ఈద ప్రసాద్, చింతలచెరువు పుల్లయ్య, పంగ సైదయ్య, నందిపాటి సతీష్, చింతల నవీన్, ఎస్.కె ఖాసిం సాహెబ్, ఈద మధు, ఈద సుధాకర్, మచ్చ కాశయ్య, పంగ నాగరాజు, జానపాటి పృధ్వి, శ్రీను, నవీను, ప్రసాద్, లింగరాజు, నాగేశ్వరరావు, శ్రీకాంత్, గోపి, వెంకట్ రాములు, నరేష్ పాల్గొన్నారు.




## బీసీ రిజర్వేషన్ల అమలు బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదే

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 15, ప్రభాత వార్త :



రాష్ట్రంలో బీసీ కుల గణన తో రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వే షన్ కల్పి స్తూ తీసుకున్న నిర్ణయం పార్ల మెంట్ చట్టం ద్వారా అమలు చేయాల్సి న బాధ్యత బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పై ఉందని సిపిఐ రాష్ట్ర కౌన్సి ల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవా రం బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర గవర్నర్ వెంటనే ఆమోదిం చి అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఆర్డీవో వి. శ్రీనివాసులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 18న తలపెట్టిన బీసీ సంఘాల బంద్ కి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుం దని తెలిపారు. బీసీ బిల్లు అమ లు పై బిజెపి పార్టీ విధానాన్ని స్పష్టం చేయాలని కోరారు, ఎన్నో ఏండ్లుగా రిజర్వేషన్ల కోసం పోరా డుతున్న బీసీ వర్గాలకు న్యాయం చేయాలని అన్నారు. బీసీలకు రాజకీయంగా ఎదుగుదల కోసం రాజకీయ న్యాయం దక్కాలంటే బీసీ రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాల్సి న అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లే శ్వరి,యల్లావుల రమేష్, మామి డి వెంకయ్య చేన్నగాని సైదులు, మామి డి నరసయ్య, ఇందిరాల వెంకటేశ్వర్లు,గుంజ సీతారాము లు,బత్తిని మల్లయ్య బత్తిని ప్రసా ద్, పుల్లయ్య, శ్రీనివాస్ తదితరు లు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ బాధితుడికి చేయూత

నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోని సామాగ్రి దగ్ధమైన, యజమాని శ్రీరాముల వెంకటేష్ కుంటుబానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మాజీ వార్డు కౌన్సిలర్ రణపంగ నాగయ్య రూ 5 వేల విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయిందని,లక్షన్నర వరకు ఆస్తి నష్టం జరిగిందని,కూలి పని చేసి బ్రతికే శ్రీరాముల వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో,గోపాల్, తిరుపయ్య, భాగ్యమ్మ జయమ్మ, చిన్నయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వరునికి వైభవంగాపాలాబిషేకములు

మేళ్ళచెర్వు అక్టోబర్ 15 ప్రభాత వా



స్థానిక గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో శ్రీ నగర్కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయములో ప్రియా నగర్లో వేంచేసియున్న శ్రీ కృష్ణ ఆలయములో బుధవారం సందర్భంగా పాలాబిషేకములు శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణములు, అర్చనలు, మంగళహారతులు దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు విశేష అర్చనలు ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాద చార్యులు, మోహన క్రిష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల, వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసు దేవా చార్యులు బట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివా చార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు అధిక సంఖ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం చేసిన
# అప్పును ఈ ప్రభుత్వం తీరుస్తుంది

**ఆలేరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

గత ప్రభుత్వం చేసిన అప్పును ఈ ప్రభుత్వం తీరుస్తుందని రోడ్లు భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లు అన్నారు. బుధవారం ఆలేరు మండలంలోని మార్కెట్ యార్డులో ఎఫ్‌పిఒ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సంవత్సరం ప్రభుత్వం 25 వేలకోట్ల రూపాయలతో వ్యవసాయ బడ్జెట్ ను కేటాయించిందని పేర్కొన్నారు. ఇటీవలి భారీ వర్షాల కారణంగా పత్తి పంటలకు నష్టం జరిగిన రైతాంగాన్ని ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందన్నారు. కొలనుపాక ఐ లెవెల్ బ్రిడ్జి పనులు వారం రోజుల్లో ప్రారంభమవుతాయని తెలిపారు. రైతులకు అధికారులు అందుబాటులో ఉండి, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి 70 శాతం ఐకేపీ సెంటర్లను మహిళలకు కేటాయించామని, ప్రతి మహిళా కోటీశ్వరురాలిగా మారడం లక్ష్యమని అన్నారు. రైతులు తమ ధాన్యం విక్ర



యించిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీచైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎఫ్‌పిఒ చైర్మన్ వస్పరి స్వామి, పిఏసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, డైరెక్టర్ లు సముద్రాల సత్యం, ఎగ్గిడి యాదగిరి, చిలుక కిష్టయ్య, మైసయ్య, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మాజీ ఎంపీపీ గందమాల అశోక్, మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, దసరి ఆంజనేయులు, మురళి, కర్రె అజయ్, బండి శ్రీనివాస్, తుంగ కుమార్, జహంగీర్, నరేశ్, రమేష్, డైరెక్టర్ సాగర్ రెడ్డి, మల్లెల శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ స్వామివారి సేవలో అరికపూడి గాంధీ కుటుంబం

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని బుధవారం పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ మర్యాదలతో అర్చకులు, అధికారులు స్వాగతం పలుకగా ప్రధాన ఆలయంలోని స్వయంభుల దర్శనం అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచన మంటపంలో అర్చకులు అరికెపూడి గాంధీ తో పాటు కుటుంబసభ్యులకు వేదఆశీర్వాదం చేసి స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# జిల్లా మహాసభలు విజయవంతం కోరుతూ కరపత్రం ఆవిష్కరణ

**రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



ఈనెల 28వ తేదీన నిర్వహించే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగో మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం రాజాపేట లో కరపత్రం ఆవిష్కరణ చేశారు. చౌటుప్పల్ లోని ఎస్ఎంరెడ్డి గార్డెన్స్‌లో మహాసభ జరుగుతుందని రాజపేట మండలం లోని అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, టిఎస్టి సభ్యులు, గీత కార్మికులు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కల్లుగీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గోపగాని యాదగిరి గౌడ్, మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు భీమగాని గోపాల్ గౌడ్, కొక్కొండ సిద్దులు, జిల్లా పెద్ద రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శాఖ రైతులకు అందుబాటులో ఉండాలి

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



పశువైద్యశాఖ రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన రైతుల పశువుల కోసం మెడిసిన్ అందజేసారు. రైతులకు, వ్యవసాయానికి వెన్నముకలుగా ఉండేవి పశువులని వాటిని సంరక్షించడం బాధ్యత అన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి టీకాను రైతులందరూ తమ పశువులకు ఉపయోగించుకోవలన్నారు. రైతులు వ్యవసాయం తో పాటు డైరీ మీద కూడా ఎక్కువ ఆధారపడుతున్నారని అన్నారు. వెంటర్నేటీ డిపార్ట్మెంట్ వారు రైతులకు అందుబాటులో ఉండి వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా పశువైద్యాధికారి జానయ్య, మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

**ఆలేరు, అక్టోబర్ 15, ప్రభాత వార్త:**



చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి అన్నారు. బుధవారం చేనేత కార్మికులతో కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రుణమాఫీ అభయాసం సబ్సిడీ 24 వేలు మంజూరి చేయాలని కొత్త జియో ట్యాగ్ నెంబర్లు ప్రతి జియో టాక్ కింద అదనంగా ఇద్దరు అనుబంధ కార్మికులు అవసరం ఉంటుందని, వితంతువులకు చేనేత పథకాలు వర్తింపజేయాలని నూలు వస్త్రాలపై ఐదు శాతం జీఎస్టీ రద్దు చేయాలని ఇక్కత్ డిజైన్లలో ప్రింటెడ్ చీరల విక్రయాల నియంత్రణ చేయాలని చేనేత ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయాలని నూలు ధరలపై 40 శాతం సబ్సిడీ పునరుద్ధరణ చేయాలని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ వర్క్ షెడ్యూల్ చేయాలని అన్నారు. ఇట్టి కార్మిక సమస్యలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో చింతకింది సిద్దులు, సత్యనారాయణ, శంకర్, ఇస్తరి, రామ ఋషి, కూడికల భావన ఋషి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్అమలు చేయాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి

**రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాజపేటలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బీసీల అందరికీ 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు ప్రభుత్వ ఉద్యోగాలలో కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్ను బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి ఆమోదించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలప్పుడు బీసీలను వాడుకోవడం చట్టసభలలో రాకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేసే వరకు సిపిఐ పార్టీ బీసీహక్కుల సాధనసమితి జాయింట్ గా పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం, సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మూలపోవయ, దయ్యాల సిద్దులు, కాలె నర్సింలు, గౌడ బాలరాజు, బండి సిద్దులు, దయ్యాల రవి, ఎమ్మ బీరప్ప, ఉపేందర్ పాల్గొన్నారు.

# అధ్వానంగా చల్లూరు రోడ్డు

## పట్టింపు లేని కార్యదర్శి

**రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం చల్లూరులో గ్రామపంచాయతీ దగ్గర అధ్వానంగా గుంతరోడ్డు ఉన్నా పంచాయతీకార్యదర్శి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇక్కడ కనిపిస్తున్న రోడ్డు చల్లూరు గ్రామంలో ప్రధానమైన రోడ్లలో ఒకటి ఇదే రోడ్డులో గుడికి గ్రామపంచాయతీకి అలాగే మంచినీళ్ల కోసం నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన రహదారి మరి ఇదే దారిలో మన గ్రామ పంచాయతీ సెక్రెటరీ కూడా రాకపోకలు జరుపుతారు. మరి ఇది ఆయనకు కనబడట్లేదా... గ్రామం యొక్క బాధ్యత అతనిది కాదా.. ప్రశ్నిస్తే బహుశా దీనికి కూడా డబ్బులు ఇస్తేనే పనులు చేస్తా.. లేకపోతే ఏ ఎమ్మెల్యేకు...ఏ ఎంపీకి చెప్పుకుంటావో చెప్పుకోపో అని బెదిరిస్తాడేమో... అని సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎంతైనా దోచుకోవడానికి అలవాటు పడ్డాక ఎవరు మాత్రం కాదు డబ్బుకు దాసోహం... గ్రామ సమస్యలను పట్టించుకోవడం మానేసి అర్థం లేని ప్రేలాపనలకు పోవటం అంత మంచిది కాదు కాబట్టి ఇకనుండి అయినా గ్రామ సమస్యలపై దృష్టి సారించి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా విధులు నిర్వర్తిస్తే గ్రామం బాగుంటుందని వాట్సాప్ లో పెట్టడంతో వైరల్ గా మారింది.

# ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 202526 విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి 9వ తరగతిలో ఖాళీగా ఉన్న పరిమిత సీట్ల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. పద్మ తెలిపారు. ఈనెల 16, 17 తేదీలలో ఇమాంపేట గురుకుల పాఠశాలలో సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తులతోపాటు కుల ధ్రువీకరణ పత్రాలు, ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థుల హాల్ టికెట్స్ ఇతర జిరాక్స్ ప్రతులు జతపరిచి దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ సంవత్సరం ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు ఇమాంపేట పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు పోలీసు ప్రజాభరోసా అవగాహన కార్యక్రమం

*.తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధవారము జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా తిరుమలగిరి పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ నర్సింహా పూలమాలవేసి జిల్లా పోలీస్ శాఖ తరపున నివాళి ఘటించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆశయ సాధన తో కృషి చేస్తే మంచి విజయాలు వస్తాయని ఎక్కడ కూడా చెడు అలవాట్లకు, చెడు ప్రవర్తనకు వెళ్ళవద్దు అని ఆయన కోరారు. తల్లిదండ్రులు నాటిన మొక్కలు పిల్లలు అని మహా వృక్షం లాగా ఎదిగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చి, సమాజసేవ చేయాలి ఆయన చెప్పారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. చెట్టు చుట్టూ మొలిచే కలుపు మొక్కలను తొలగించినట్లు మన చుట్టూ ఉన్న చెడును తొలగించాలి. క్రమశిక్షణతో ఉండాలి, ఆశయాల కోసం పట్టుదలతో, క్రమశిక్షణతో కృషి చేస్తే మంచి విజయాలు సాధిస్తారు, నెల మొత్తం కష్టపడి




పని చేసి సంపాదించిన సొమ్మును ఒక్క ఓటిపి ద్వారానో, ఒక బ్లూ లింక్ ద్వారానో సైబర్ మోసగాళ్ళు దోచుకుంటున్నారు. ఇలాంటి వాటిని నిర్మూలించాలి అన్నారు. సమాజంలో చిన్న చిన్న గొడవల వల్ల సమయాన్ని ఆర్థికంగా నష్టాన్ని చూస్తున్నారు ఎవ్వరూ గొడవలు పెట్టుకోవద్దు అనేది తెలియ జేయాలి నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడిని విద్యార్థులు నిజం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఇన్ తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతుల మోసపోవద్దు

*ు నాగారం అక్టోబర్ 15 ప్రభాతవార్త.*

రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామె ల్ అన్నారు బుధవారం మండల పరిధిలోని పనిగిరి వర్ధమానుకోట గ్రామాలలో పిఏసిఎస్,ఐకేపి సెంటర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ఆయన విచ్చేసి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర 2389 పొందాలని సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏలుసోజ్ చామంతి నరేష్ పిఏసి చైర్మన్ పాలపు చంద్రశేఖర్ ఏపీఎం వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు తో దుసు లింగయ్య యాదవ్ మండల నాయకులు పానుగంటి



నరసింహారెడ్డి ఎలమకంటి సోమన్న కన్నె బోయిన వెంకట బిక్షం మంగదుడ్డళ్ల దశరథ బయ్యం వెంకన్న యానాల ఇంద్రసేనారెడ్డి నాతి వీరమల్లు జంపాల రవి తాసిల్దార్ హరి కిషోర్ శర్మ ఏవో కృష్ణ కాంత్ ఎస్సై యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*. తుంగతుర్తి. అక్టోబర్ 15ప్రభాతవార్త.*

కేంద్ర ప్రభుత్వం జాతీయ బ్యాంకుల ద్వారా నిరుపేదలకు బీమా సౌకర్యం కల్పించాలని ఆలోచనతో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట నాగ ప్రసాద్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో బీమా చేసుకొని ప్రమాదవశాత్తు మరణించిన వారికి భీమా సొమ్ముకు సంబంధించిన చెక్కులను నామినీలకు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ బ్యాంకులో ఖాతాదారుడు అయి ఉండి సంవత్సరానికి 436 ప్రీమియం చెల్లించినచో వారికి భీమా వర్తిస్తుందన్నారు .ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకానికి 18 నుండి 50 సంవత్సరాలు ,ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన పథకానికి 18 నుంచి 70 సంవత్సరాల వయసుగల వారు అని భువనపేర్కొన్నారు . ఈ సందర్భంగా బ్యాంకు



నుండి బీమా చేసుకొని మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ వెంగళరావు బ్యాంకు సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవొద్దు

*.మోతె.. అక్టోబర్ 15 ప్రభాత వార్త..*



అన్నదాతలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు దాన్యం అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తగూడెం, మామిల్లగూడెం, విబులాపురం, రాంపురం తండా ,అన్నారుగూడెం, ఉర్లుగొండ , బురకచర్ల , అప్పన్న గూడెం,హుస్సేన్ బాద్, మోతె, నామవరం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష ్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఏపీఎం మంజుల, సీసీ లు ఉపేందర్, విజయలక్ష్మి,మాజి జెడ్పిటిసి పుల్లారావు, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, వివోఏ లు సరిత, గురు స్వామి, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జాతీయ సమైక్యతను చాటి చెప్పాలి

*నాగారం అక్టోబర్ 15 ప్రభాత వార్త.*



విద్యార్థులు జాతీయ సమైక్యతను చాటి చెప్పాలని ప్రధానోపాధ్యాయులు బి విష్ణుమూర్తి అన్నారు బుధవారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలం జయంతిని పురస్కరించుకొనే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులకు 30 వేల రూపాయల విలువైన క్రీడా దుస్తులను చాలా సంతోషకరమని అ న్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొంపెల్లి శ్రీనివాస్ పొదిల వెంకన్న జేరిపోతుల సంపత్ కుమార్ వ గిలి శెట్టి రామరత్నం జటంగి అనిల్ సత్యనారాయణ ఉపాధ్యాయులు కే సైదులు శ్రీదేవి హరికిషన్ విజయలక్షి ్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

*తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త*



భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి విఠల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రనమలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మందడి పద్మా రెడ్డి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అబ్దుల్ కలాం అపర మేధావి, క్షి పిణీ పితామహుడు అని ఆయన వినయం, అంకితభావం, నిబద్ధత అందరికీ ఇష్టమైన వ్యక్తిగా చేశాయని, ఆయన కొటేషన్స్ ఆచరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి బన్వరి నర్సయ్య, కోశాధికారి చిత్తలూరి పుల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు చెట్టిపల్లి మల్లయ్య, ఉపాధ్యక్షులు సంకేపల్లి సత్తిరెడ్డి, కె. కొమిరెల్లి, కె. రాములు, కె. రాంరెడ్డి, కె. కృష్ణమాచారి, వి. విద్యాసాగర్ రెడ్డి, కె. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు



*పెన్ పహాడ్, అక్టోబర్ 15( ప్రభాతవార్త*

)పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని పెన్ పహాడ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ అనంతుల వెంకన్న అన్నారు. అక్టోబర్ 15వ తేదీ నుంచి నవంబర్ 14 వరకు అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. బుధవారం మండల పరిధిలోని భక్తలాపురం గ్రామంలో 130 పశువులకు టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ అనంతల వెంకన్న తెలిపారు.గ్రామాల్లోకి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న విజ్ఞప్తి చేశారు

## రాష్ట్రస్థాయికబడ్డీ క్రీడల కు ఎంపికైనజక్కి శేఖర్

*తుంగతుర్తి . అక్టోబర్ 15. ప్రభాతవార్త*

ం్రదంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న జక్కి శ్రీకర్ అండర్14 విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికయ్యాడు. కబడ్డీ క్రీడలలో మండల, జిల్లా స్థాయిలో రాణించాడు. ఈ నెల 16 నుంచి 19 వరకు రంగారెడ్డి జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ,ఫిజికల్ డైరెక్టర్ యాకయ్య ,ఉపాధ్యాయులు శ్రీకర్ ను. అభినందించారు.






## ట్రిబుల్ ఆర్ రూట్ మ్యాప్ పరిశ్రమలను కాపాడేలా ఉందిట్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ ను శాస్త్రీయంగా రూపొందించాలి

చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

రూట్ మ్యాప్ సక్రమంగా లేదని సిపిఐ జాతీయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ప్రకారం కోల్పోతున్న రైతుల భూములను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి బుధవారం పల్లా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ ను అశాస్త్రీయంగా ఓ ఆర్ ఆర్ రోడ్డు నుంచి 40 నుంచి 60 కిలోమీటర్లు తీసుకొని, చౌటుప్పల్ కు ఉత్తర, దక్షి ణ ప్రాంతంలో 28 కిలోమీటర్లు ఎందుకు కుదించారని ఆయన నిలదీశారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను పాము వంకర లాగా తిప్పుతూ ఒకచోట 50 కిలోమీటర్లు మరోచోట 60 కిలోమీటర్లు చౌటుప్పల్ దగ్గరికి



వచ్చేసరికి 28 కిలోమీటర్లు ఇన్ని రకాలుగా మార్చడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో బయట పెట్టాలన్నారు. ఓ ఆర్ ఆర్ నుండి ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ సమాంతర దూరం నుంచి మార్చాలన్నారు. ప్రస్తుత అలైన్మెంటు దివిస్ ఫార్మా కంపెనీని కాపాడడం కోసమే మార్చినట్టు తెలుస్తుందన్నారు. ఫార్మా కంపెనీల కోసం కాకుండా పేద రైతులను దృష్టిలో పెట్టుకొని శాస్త్రీయంగా అలైన్మెంట్ చేయాలని, సన్న చిన్న కారు రైతులను నాశనం చేసి వారి శవాలపై రోడ్లు నిర్మిస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించాలి

చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో జరుగుతున్న అక్రమ కట్టడాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని చౌటుప్పల్ ఊర చెరువు ను, అక్రమ కట్టడాలను బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా శంకరయ్య తదితర నాయకులు మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో లక్కారం చెరువు నిండి అలుగు ద్వారా చౌటుప్ప ఊర చెరువులోకి వర్షపు నీరు వచ్చి ఊర చెరువు నిండితే చౌటుప్పల పుర ప్రజలకు దహన సంస్కారాలకు సంబంధించిన స్థలం మునిగిపోయే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు కల్పించకొని



ప్రజలకు దహన సంస్కారాలకు శాశ్వత పరిష్కారం చూపెట్టాలన్నారు. లేనిపక్షంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు పట్టణ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ముత్యాల భూపాల్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్ మారగోని గణేష్, బూత్ అధ్యక్షులు పాశం భరత్, ఎర్రగొని సత్యనారాయణ, గుండెపల్లి వెంకటరెడ్డి, పబ్బు నాగరాజు, బి మనోజ్, సిహెచ్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

రామన్నపేట, అక్టోబర్ 15 ప్రభాతవా

మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం భారతదేశ మాజీ రాష్ట్రపతి మిసైల్ మ్యాన్ భారతరత్న డా. ఏ.పీ.జే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి ఉపాధ్యాయులు డా. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు స్వామి మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆదర్శ జీవనం గురించి, ఆయన స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు ఆచరించాల్సి న అంశాలను వివరించారు. అనంతరం పాఠశాలలో ప్రతీరోజు ఉదయం సాయంత్రం 9వ,10వ తరగతుల విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నందున ఖాళీ కడుపులతో చదవడానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో వారికి ప్రతీరోజు పాఠశాల తరపున "స్నాక్స్"అందివ్వడానికి



ఉపాధ్యాయులందరూ తమ స్వంత వేతనాల నుండి కంట్రిబ్యూషన్ చేయనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. విద్యార్థులు బాగా చదివి తామూ అబ్దుల్ కలాంలా గొప్ప స్థాయికి ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్ మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, పాల్వంచ హరికిషన్, గాదె పారిజాత అమరయ్య, గణేశ్ విద్యార్థులు, పాల్గొన్నారు.

## న్యాయసేవ కేంద్రాలను వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలి



భువనగిరి రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలు మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వయో వృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, జిల్లా కలెక్టరేట్ లోని అప్పిలేట్ ట్రిబ్యునల్ లో లీగల్ సర్వీసెస్ క్లినిక్ లను సంస్థ కార్యదర్శి వి మాధవి లత ఏర్పాటు చేశారు. ఈ క్లినిక్స్ ద్వారా వయో వృద్ధులకు న్యాయ సేవలను , న్యాయపరమైన సలహాలను న్యాయ సహాయ న్యాయవాది ద్వారా ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సహాయం కేంద్రాలలో న్యాయ సహాయ న్యాయవాది జి. నాగరాజు, పారా లీగల్ వాలంటీర్ కె.మల్లేష్ సేవలు అందిస్తారని తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన కాసుల ఆంజనేయులు గౌడ్

బీబీనగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. భువనగిరి పట్టణ కేంద్రంలోని మినర్వ కాఫీ షాప్ బ్లూ ఫాక్స్ రెస్టారెంట్ లో ఆయనను కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల మహేష్ గౌడ్ ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలుకు ఘనంగా సన్మానం

బీబీనగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

మండలంలోని కొండమడుగు గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన ఉపాధ్యాయురాలు మందడి ప్రతిమ మేడ్చల్ జిల్లా సూరారం ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కొండమడుగు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు న్యాయ్యమైన విద్యను అందించి బదిలీపై వెళ్లడంతో ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆమెను ఘనంగా సన్మానించి బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, భువనగిరి మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్, చైర్మన్ స్వప్న, మాజీ చైర్మన్ రాజ మల్లేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన మహిళ కోసం కుటుంబ సభ్యులు భాద్యత తీసుకోవాలి

సూర్యాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



ప్రభాతవార్త: ఆరోగ్యవంతమైన మహిళ కోసం కుటుంబ సభ్యులు భాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. పోషణ మాసం లో భాగంగా సూర్యాపేట పట్టణం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోషణ లోపం లేని సమాజాన్ని నిర్మించడమే పోషణ మాసం లక్ష్యమని, అందుకు క్రింది స్థాయిలో కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు అభినందనలు తెలిపారు. సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, సుబ్బలక్ష్మి, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ జిల్లా బ్లాక్ కోఆర్డినేటర్లు, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## సిపిఐ నాయకులకు ఘనస్వాగతం సన్మానం

చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

ల్ పట్టణానికి వచ్చిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ నూతన కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి లకు ఏఐటీయూసీ, సివిల్ సప్లయి, హమాలీ యూనియన్ ల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు, పూలదండతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కురిమిద్ద శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, కళ్లెం కృష్ణ, బోడ సుదర్శన్, పెరబోయిన మహేందర్, నాయకులు పిల్లి శంకర్, పగిళ్ల మోహన్ రెడ్డి, పాపగల్ల శంకరయ్య, కొండూరు వెంకటేష్ రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత జాబితా నుంచి తమ భూములను తొలగించాలని కలెక్టర్ కు వినతి

చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

జాబితా నుంచి తమ భూములను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకుడు అర్ర వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని అల్లాపురం గ్రామ బాధిత రైతులు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. సర్వేనెంబర్ 106 ను పూర్తిస్థాయిలో సర్వే చేసి నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఏడి, ఆర్డీవోలకు వినతి పత్రాలు అందజేశారు. ముత్యాల కృష్ణారెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి జంగారెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల ప్రతాపరెడ్డి, భూతం లింగస్వామి, భూతం యాదయ్య, బొడ్డు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 18న తెలంగాణ బంద్ లో పాల్గొని రిజర్వేషన్లు సాధించుకుందాం

*తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త.*

స్థానిక సంస్థల్లో చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ అక్టోబర్ 18 శనివారం నాడు బీసీ రితిడి ఆధ్వర్యంలో బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తెలంగాణ రాష్ట్ర బంద్ నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సగభాగం ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకుండా, 79 సంవత్సరాలుగా మోసం చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 42!! రిజర్వేషన్లు అమలుపరుస్తామని జీవో నెంబర్ 9 ని తీసుకోని వస్తే కొందరు బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టు ఆశ్రయించి రిజర్వేషన్లు ఇవ్వద్దని పిటిషన్ వేయడం జరిగిందని అన్నారు. దానితో కోర్టు రిజర్వేషన్ల స్టేను నాలుగు వారాలు విధించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో ఉన్న అన్ని కుల సంఘాలు కలిసి ఏకతాటి మీద వచ్చి రాజకీయ పార్టీలను ఒత్తిడి తెచ్చే విధంగా పోరాటం చేస్తేనే మన హక్కులను, మన రిజర్వేషన్లు సాధించుకుంటామని అన్నారు . ఈనెల 18 జరగబోయే బంద్ లో కుల



సంఘాలు పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా తిరుమలగిరి పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులను, వివిధ కాలేజీల, పాఠశాలల యాజమాన్యాల తో పాటు వివిధ వ్యాపార అసోసియేషన్లను కలిసి బందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు వంగరి బ్రహ్మం, ముద్దంగుల యాదగిరి, చింతకింది మురళి, గూడూరు వెంకన్న, చింతకింది సోమనారాయణ, పులిమాటి వెంకన్న, గూడూరు రాజు, జంపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



*మద్దిరాల /అక్టోబర్ 15:ప్రభాత వార్త:*

రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు బుధవారంవారం మండల పరిధిలోని రెడ్డిగూడెం ముకుందాపురం జి కొత్తపల్లి చందుపట్ల పోలుమల్ల గ్రామాలలోఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు కల్లాల వద్దనే 17!! తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకుని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఏ గ్రేడ్ ధాన్యానికి 23 89 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 23 69 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సన్న రకాలకు అదనంగా ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగాపని చేస్తుందని ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్ పాక అమృతమల్లు కొమ్ము వెంకన్న పచ్చిపాల సుమతి వెంకన్న తాసిల్దార్ ఆహేశా పర్వీన్ వ్యవసాయ అధికారి అనీషా రూహి ఏపీఎం శ్రీనివాస్ సీసీ సుధాకర్ ఏఈఓ ఆహేశ శ్యామ్ రెడ్డి లింగన్న లింగరాజు వెంకన్న వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి సుధాకర్ రెడ్డి నారాయణరెడ్డి శ్రీనివాస్ వెంకన్న రేసు జగదీష్ బొబ్బిలి వెంకన్న శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మెప్మా ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో మాలిపురం గ్రామం లో మెప్మా ఆధ్వర్యంలో వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి తుంగతుర్తి ఎమ్మెల్యే అందుల సామేలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రతి రైతు పొందాలన్నారు దాన్యం ఎలాంటి తాలు కొట్టు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి పద్ధతుల ప్రతి రైతు పొందాలని ఆయన అన్నారు ఏ గ్రేడ్ కు రూపాయలు 2389 పొందాలన్నారు రైతులు పండించిన ప్రతి గింజ గవర్నమెంట్ కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని తెలియజేశారు. నాణ్యమైన



ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శాగంటి అనసూయ రాములు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ తాసిల్దార్ హరిప్రసాద్ మున్సిపల్ కమిషనర్ మున్సీరుహెలీ వంగాల దానయ్య. రాము గౌడు జంపాలభిక్షం మెప్మా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

*నాగారం అక్టోబర్ 15 ప్రభాతవార్త.*



మండల పరిధిలోని పసిగిరి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి డి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన 143 తెల్ల పశువులకు 106 నల్ల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్ను వేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి లక్షణాలు కలిగిన పశువులలో తీవ్రమైన జ్వరం నోటి నుండి చొంగ కారడం ఎదకు రాకపోవడం సంవత్సరంలోపు వయసు ఉన్న పశువులు మరణించడం ఎక్కువగా సంభవిస్తాయని పేర్కొన్నారు ఇలాంటి లక్షణాలు కలిగినప్పుడు వెంటనే దగ్గరలో ఉన్న పశువైద్యాధికారులను సంప్రదించి టీకాలను వేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంచాలకులు వెంకన్న తుంగతుర్తి సహాయ సంచాలకులు బి రవి ప్రసాద్ నాగారం మండల పశువైద్యాధికారి బత్తుల రవి పశువైద్యాధికారులు నాగరాజు స్వప్న మోనిక ప్రియదర్శిని మురళి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

*మోతె, అక్టోబర్ 15 ప్రభాతవార్త..*



స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు రేవంత్ సర్కార్పై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ తెలిపారు. బుధవారం మండలం లోని బుర్కచర్ల గ్రామం లో జరిగిన సంఘం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ..6000 పెన్షన్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, బ్యాక్లాగ్ ఉద్యోగాలు, ప్రత్యేక శాఖ ఏర్పాటు వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి ,కొల్లూరి ఈదయ్య బాబు, జంజిరాల సుధాకర్, ఉప్పునూతల నరసయ్య, మున్న మధు యాదవ్, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కాంగ్రెస్ పార్టీ నికార్సైన నాయకుడిని కోల్పోయింది

*తుంగతుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవా*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ కి నికార్ సైన నాయకుడురామ్ రెడ్డి దామోదర్ రెడ్డి లాంటి నాయకుని కోల్పోవడం బాధాకరమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని దామోదర్ రెడ్డి గారినివాసంలో దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్టీ నాయకుల తో కలిసి ఘనంగానివాళులు అర్పించారు. సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, రమేష్ తుంగతుర్తి,తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తీగల గిరిధర్ రెడ్డి, ఎల్సోజు చామంతి నరేష్, దొంగరి గోవర్ధన్, అవిలమల్లు యాదవ్ నాయకులు గుడిపాటి నర్సయ్య, తిరుమల ప్రగడ కిషన్ రావు, నాగం సుధాకర్ రెడ్డి, పచ్చిపాల సుమతి,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు సంకినేని రమేష్, అజయ్ కుమార్, అశోక్ యాదవ్ ,ముత్యాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన రిషి వర్ధన్



*నాగారం అక్టోబర్ 15 ప్రభాత వార్త.*

జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న రిషి వర్ధన్ అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు కబడ్డీ క్రీడలలో మండల జిల్లా స్థాయిలో రాణించాడు ఈనెల 16 నుండి 19 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడానికి ఎంపికయ్యాడు ఈ సందర్భంగా మండల విద్యార్థి కారి వాసం ప్రభాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసిన పశువుల ఆరోగ్య సిబ్బంది

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్15(ప్రభాతవార్త )*

జాజిరెడ్డిగూడెం మండలంలో కోడూరు మరియు కొత్తగూడెం గ్రామాల్లో పశువులకు బుధవారం పశువైద్యాధికారి అర్జున్ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధీటీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మధుసూదన్, అర్జున్, యాకయ్య మరియు రైతులు పాల్గొన్నారు



# మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

*పెన్ పహాడ్, అక్టోబర్ 15 ( ప్రభాత వార్త*

) మండలంలో 2025 విద్యా సంవత్సరంలో నాలుగు ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ ఎస్ గాజుల మల్కాపురం, ఎంపీపీ ఎస్ మొరుసకుంట తండా , ఎంపీపీ ఎస్ రంగయ్య గూడెం, ఎంపీపీ ఎస్ చిన్నగార కుంట తండా పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభించేందుకు ప్రభుత్వ అనుమతి ఇచ్చినందున ప్రతి పాఠశాల నుంచి తాత్కాలిక పద్ధతిలో ఒక ప్రైమరీ టీచర్, ఒక ఆయా నియమించేందుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్, మండల విద్యాధికారి నకిరేకంటి రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైమరీ టీచర్ ఇంటర్మీడియట్ , ఆయాకు ఏడవ తరగతి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థి అదే గ్రామపంచాయతీ వారే ఉండాలి. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో 22వ తేదీ వరకు అందజేయాలని అన్నారు.

# ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు సంసిద్ధం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

*సూర్యాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు సంసిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి తెలిపారు.బుధవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తో కలిసి హైదరాబాద్ నుండి 2025 26 ఖరీఫ్ ధాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ఈ విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని, రైతులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. గత యసంగిలో అధికారులు, మిల్లర్లు , ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమన్వయంతో సత్ఫలితాలను సాధించడం జరిగిందని ఆయన తెలిపారు .రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు ధాన్యం సేకరణను విజయవంతంగా




నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా 2025 26 ఖరీఫ్ ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యంతో పాటు, పత్తి, మొక్కజొన్న, సోయా పంటల సేకరణ పై కూడా దృష్టి సారించాలని చెప్పారు .జిల్లా నుండి అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా పౌర పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాము, డి ఆర్ డి ఓ వి.వి అప్పారావు, డి సి ఓ పద్మ, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ ఏడి శర్మ,ట్రాన్స్పోర్ట్ అధికారి జయప్రకాష్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకుంటాం

ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని అంగీకరించం

పార్టీ బలోపేతానికి సంగతన్ సృజన్ అభియాన్

అధ్యక్షుల ఎంపికకు అభిప్రాయ సేకరణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

బనక చర్ల ప్రాజెక్టు నిర్మాణం అడ్డుకుంటామని ఆల్మట్టి ఎత్తు పెంపును అంగీకరించేది లేదని టిఆర్ఎస్ నేతలు అపోహలు సృష్టిస్తున్నారని ప్రజల్లో గందరగోళాన్ని కల్పిస్తున్నారని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడలో బుధవారం హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంగతన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాకి ఏఐసీసీ పరిశీలకులు వచ్చి అభిప్రాయాలను సేకరించి జిల్లాల అధ్యక్షులు ఎంపికకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలను నిర్వహించి డిసిసి అధ్యక్షులు ఎంపికకు అభిప్రాయాలను సేకరిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కోదాడకు ఏఐసిసి పరిశీలకుడు సారత్ రౌత్ సమావేశంలో పాల్గొని అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. బనకచర్ల విషయంలో నమ్మశక్యం కానీ మాటలతో భారత రాష్ట్ర సమితి గందరగోళము సృష్టించడంతోపాటు కుట్రలకు తెరలేపిందన్నారు.కృష్ణా జల వివాదాల విషయంలో ట్రిబ్యునల్ తో పాటు సుప్రీంకోర్టులో కూడా న్యాయపోరాటం చేస్తామన్నారు. కృష్ణా జలాశయాలలో తెలంగాణ వాటా సాధించేందుకుగాను ట్రిబ్యునల్ కు మంత్రి హోదాలో తానే స్వయంగా హాజరైన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి హోదాలో ట్రిబ్యునల్ కు హాజరైన మొట్టమొదటి మంత్రిని తానేనని ఉత్తం తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ హక్కులను కాపాడే కమిట్మెంట్ తోటే ట్రిబ్యునల్ కు హాజరైనట్లు తెలిపారు. కృష్ణా జలాశయాలలో ఆంధ్రప్రదేశ్ కు 811 టీఎంసీలు తెలంగాణకు 299 టీఎంసీలు ఒప్పుకున్న చరిత్ర భారత రాష్ట్ర సమితి పాలకులదని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో నీటిపారుదల రంగంపై




కోటి 80 వేల రూపాయలు ఖర్చుపెట్టినప్పటికీ సాధించింది ఏమీ లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద సాగులోకి వచ్చింది నామమాత్రపు ఆయకట్టే అని స్పష్టం చేశారు. పాలమూరు, రంగారెడ్డి, సీతారామలతో వనగూరిన ప్రయోజనము ఏమీ లేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎస్ఎల్బీసీని పూర్తికావిస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో కల్వకుర్తి, దేవాదుల, నెట్టెంపాడు, కోయిల సాగర్, బీమా, ఎస్ఎల్బీసీలు నిరక్ష్యాన్లికి గురయ్యాయి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. డిండి ప్రాజెక్టుకు గత పాలకులు నీటి కేటాయింపులు చేయలేకపోయారని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వము నిధులు మంజూరు చేసిందన్నారు. సూర్యాపేట జిల్లాకు దేవాదుల నీరు రప్పించడమే ప్రభుత్వ లక్ష యమన్నారు. ధాన్యం దిగుబడిలో తెలంగాణ సంచలన రికార్డు నమోదు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ పది సంవత్సరాలలో రాని దిగుబడి రెండు సంవత్సరాల కాలంలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిందన్నారు. కృష్ణా గోదావరి జలాశయాల వినియోగంతో ప్రభుత్వము అనుసరించిన విధానాల ఫలితంగా అధిక దిగుబడి సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి డెలిగేట్లు లక్షీ మ్మనారాయణ రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ తానై కాలి నడకన సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికై కృషి

కాలినడకన మండల కేంద్రాన్ని సందర్శించిన : కలెక్టర్

**వార్త కథనానికి స్పందన**

*బొమ్మలరామారం అక్టోబర్ 15 ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ అయి ఉండి గ్రామ సమస్యలను నేరుగా కాలినడకల ద్వారా సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా అధికారులు అప్రమత్తం చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయానికి విచ్చేసిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వార్త కథనంలో వచ్చిన కథనం "నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలు" అనే సంచిక స్పందించి వెంటనే ప్రభుత్వ భవనాల దగ్గరకు బయలుదేరగా మధ్యలో గ్రామ సమస్యలు గ్రామ ప్రజలు ఒక్కొక్కరుగా చెప్పడంతో కాలినడకల ద్వారా సుమారుగా రెండు కిలోమీటర్ల వరకు నడుచుకుంటూ వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. బొమ్మలరామారం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న బీసీ హాస్టల్ ను పశువుల వైద్యశాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలను మండల కేంద్ర చౌరస్తాను. క్షుణ్ణంగా పరిశీలించారు. బీసీ హాస్టల్ ను నిత్య మార్కెట్ చేయాలని గ్రామ ప్రజలు కోరగా ఆ దిశగా తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శిథిలావస్థకు చేరిన పశువుల దావకాన సంబంధించిన పూర్తి దాటా



తెప్పించుకొని దాని సమస్య కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మండల కేంద్రంలో చౌరస్తాలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను ఆయన పరిశీలించి రోడ్డును సమానంగా చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూసే విధంగా ప్రభుత్వానికి నివేదిక తయారు చేస్తామని తెలిపారు.. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన చేసి బిల్లులు రాని వారికి బిల్లులు ఇచ్చేలా చూడాలని హౌసింగ్ ఏఈ కి ఆదేశాలు ఇచ్చారు. బొమ్మలరామారం మండల కేంద్రంలోని 50 సర్వే నెంబర్లలో రికార్డు పరంగా 702 ఎకరాలు ఉండగా 330 ఎకరాలు ఎక్సెస్ గా ఉందని దాని పరిష్కారాన్ని కొరకై చర్యలు చేపట్టామని త్వరలో దాన్ని పరిష్కరించి రికార్డు సరిచేసి 50 సర్వే నెంబర్లు సర్వే చేపిస్తామని ఆయన అన్నారు.... బొమ్మలరామారం మండల కేంద్రంలో ధాన్యం కొలువలు కేంద్రాన్ని ఇంకొకటి వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.... ఆయన వెంట స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసరావు. ఎంపీడీవో రాజా త్రివిక్రమ్. స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం.భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్ధమడుగు రాజేష్ పైలెట్.కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిడి జంగారెడ్డి. శ్రీరాముల నాయక్. స్థానిక మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సాదుల ప్రవీణ్. నాయకులు మైలారం ఈశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు...

# అంకితభావంతో విధులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

*భువనగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 మంది టూరిజం పోలీస్ సిబ్బందిని కేటాయించిన నేపథ్యంలో, యాదాద్రి భువనగిరి జిల్లాకు 15 మంది పోలీస్ అధికారులు కేటాయించబడ్డారు. ఈ సందర్భంలో జిల్లా టూరిజం , యువజన అధికారి కే. ధనంజనేయులు నూతనంగా నియమితులైన టూరిజం పోలీస్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ను మర్యాద పూర్వకంగా కలిసారు.కలెక్టర్ హనుమంత్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, పర్యాటక ప్రాంతాల్లో భద్రతను కాపాడడం తమ ముఖ్య కర్తవ్యమని, అలాగే సమయపాలనతో తమ విధుల్లో నిబద్ధతతో పని చేయాలని సిబ్బందిని ఆదేశించారు.జిల్లాలో విధులు చేపట్టిన ప్రాంతాలు ఇలా ఉన్నాయి.భువనగిరి కోట కు డి. సునీత, బి. రాజశేఖర్, ఎల్. మమతా, ఎ. దుర్గ,యాదాద్రి దేవస్థానం కు కె. మహేందర్ గౌడ్, కె. నరేష్, సింగం నవీన్, ఎన్. శ్రీనివాస్, కస్తూరి శ్రీకాంత్, యెమ్.డి. హజ్మత్ ,పోచంపల్లి రూరల్ కు డి. సంతోష్, ఎన్. లావణ్య, జి. జాహ్నవి, సి.హెచ్. భవాని ల ను కేటాయించారు. పర్యాటక ప్రాంతాలను సందర్శించే దేశీయ, విదేశీ పర్యాటకులకు భద్రతా చర్యలు కల్పించడం., రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలను ప్రోత్సహించి పర్యాటక ఆకర్షణను పెంచడం, పర్యాటక ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం,పర్యాటకులకు భద్రతతో పాటు సమాచారాన్ని అందించడం మరియు ప్రదేశ ప్రాముఖ్యతను తెలియజేయడం, పర్యాటక ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, గస్తీ జనసమూహ నియంత్రణ. దారి తప్పిన లేదా సహాయం అవసరమైన పర్యాటకులకు సహాయం , మార్గదర్శనం అందించడం,పర్యాటకుల భద్రత ద్వారా రాష్ట్ర పర్యాటక ప్రదేశాలకు సానుకూల బ్రాండ్ ఇమేజ్‌ను నిర్మించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పర్యాటక ప్రాంతాల్లో భద్రతా వాతావరణం ఏర్పడి, రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపు వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రెవిన్యూ సదస్సుల ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

: జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*బొమ్మలరామారం అక్టోబర్ 15 ప్రభాతవార్త*

:ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం బొమ్మలరామారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన జీపీఓ లు ఎప్పుడు గ్రామాల పరిధిలో అందుబాటులో ఉండాలన్నారు.గ్రామ పాలన అధికారులు భూ సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించా లన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల పెండింగ్ లో పెట్టకుండా , ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు..అనంతరం బొమ్మలరామారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్....గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయ, ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు.పూర్తి స్థాయి నిర్మాణ పనులు అయిన ఇండ్లు ఎన్ని అని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ దశ, వరకు పూర్తి అయినా ఇండ్లని పరిశీలించారు .లబ్ధిదారులు అందరూ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు. ఎంపీడీవో రాజా త్రివిక్రమ్. స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం. ఆర్ ఐ వెంకట్ రెడ్డి భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్ధమడుగు రాజేష్ పైలెట్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాముడి జంగారెడ్డి. స్థానిక మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్. శ్రీరాముల నాయక్ . గ్రామ శాఖ అధ్యక్షులు సాదుల ప్రవీణ్. మైలారం ఈశ్వర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకం

**కోదాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

సుస్థిర అభివృద్ధి సాధనలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత అత్యంత కీలకమని, పర్యావరణహిత స్వదేశీ ఉత్పత్తుల దేశ ఆర్థిక అభివృద్ధి వేగంగా పురోగమిస్తుందని ప్రముఖ పర్యావరణవేత్త సురేష్ గుప్తా పేర్కొన్నారు మంగళవారం మున్సిపల్ పరిధిలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ భారత పర్యావరణము, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మార్గనిర్దేశం లో పనిచేస్తున్న తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్,కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన స్వదేశీ ఆర్థిక అభివృద్ధికి దోహదంచేసే పర్యావరణ ఉత్పత్తుల కార్యశాల మరియు ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. సుస్థిర అభివృద్ధి సాధనలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత అత్యంత కీలకమని, పర్యావరణ హిత స్వదేశీ ఉత్పత్తుల ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చునన్నారు.కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మరియు అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ చందా అప్పారావు మాట్లాడుతూ విభిన్న ఆలోచన లు ఎన్ని ఉన్నప్పటికీ సుస్థిర ఆర్థిక అభివృద్ధి పర్యావరణహిత స్వదేశీ ఉత్పత్తి విషయంలో అందరిలోనూ ఏకాభిప్రాయం సాధ్యమవుతుందని,విద్యార్థులలో దేశభక్తిని, పర్యావరణ పరిరక్షణ పరమైన ప్రగతి కాంక్షను పెంపొందించడంలో అది మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు.విద్యార్థిని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పలువురు పారిశుద్ధ్య కార్మికులను కూడా భాగస్వాములను చేసి శ్రమ,సంస్కృతిని గౌరవించడం జరిగింది. స్థానిక డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులతో పాటు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివిధ కళాశాలల



విద్యార్థులు కార్యశాల మరియు ప్రదర్శనశాలను సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణ మున్సిపాలిటీకి సంబంధించి న మెప్మా బృందం మరియు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్ర పరిశోధనా బృందం వారి పర్యావరణ ఉత్పత్తులను ప్రదర్శించారు. మట్టి విగ్రహాలను తయారు చేసే పట్టణ పర్యావరణవాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సామాజిక చైతన్యాన్ని పాల్గొన్నారు.ప్రేరేపించడంలో కె ఆర్ ఆర్ కళాశాల నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి సహకరిస్తున్నందుకుగాను అందరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి హదస రాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పట్టణ ప్రముఖులు, పర్యావరణ వాదులు,కేఆర్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని కలిగి ఉండాలి

-డ్రగ్స్ , సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలి

- సీఐ రామకృష్ణారెడ్డి

**నడిగూడెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా బుధవారం మండలంలోని కర్విరాల మోడల్ స్కూల్ కళాశాలలో పోలీస్ ప్రజాభరోసా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మునగాల సిఐ రామ కృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శాంతి భద్రతలు, చట్టాలు, మంచి ప్రవర్తన, విద్యార్థి ఉన్నత లక్ష్యాలు, పట్టుదలతో కృషి చేయడం, విజయాలు అవకాశాలుగురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భారతదేశ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకుని ఆయన జీవితం గురించి కలాం సాధించిన విజయాలు, దేశానికి చేసిన సేవ, కృషి గురించి విద్యార్థులకు వివరించారు.ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలని అబ్దుల్ కాలం ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆశయ సాధన కోసం కృషి చేస్తేనే విజయాలు వస్తాయని తెలిపారు. పాఠశాలలో ఎందుకు ఉన్నాము అనేది గుర్తుంచుకోవాలి, చదువు చాలా విలువైనది ప్రపంచంలో చదువుతోనే విజ్ఞానం వెలుగోందుతుంది అన్నారు. విజ్ఞానాన్ని, తెలివిని, మంచి నడవడికను విద్యాలయాలు నేర్పిస్తాయి, విద్యార్థికి తరగతి గది ఒక ప్రయోగశాల అన్నారు. బాగా చదివి ప్రయోజకులు కావాలి, సదుపాయాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. అవకాశాలు లేని రోజుల్లో మంచి విజయాలు సాదించిన గొప్పవాళ్ళు ఉన్నానుఅలాంటి వారి విజయగధాలను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.బాలికలు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరాలని అన్నారు, సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయి వాటి నిర్మూలనకు చదువు మార్గం అన్నారు.ప్రావీణ్యం ఉన్న అంశంలో కృషి చేయాలి,ఆటలు ఆడాలి, శారీరకంగా దృఢంగా ఉండాలి అని కోరారు.భేటీ బచావో భేటీ పడావో



నినాదంతో బాలికల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి, బాలికలను ఎదగనివ్వాలి అని కోరారు. బాల్య వివాహాలు చేయవద్దు అని కోరారు. విద్యార్థులు చిన్నచిన్న సమస్యలకు ఒత్తిడికి లోనై, ఆకర్షణలకు లోనై బంగారు జీవితాన్ని భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దు ఆత్మహత్య లాంటివి చేసుకోవద్దు అని కోరారు. చెడు అలవాట్లకు లోను కావద్దు మంచి పుస్తకాలను మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకోవాలి, కష్టపడి చదివి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఏ రకంగానైనా వేధింపులు జరుగుతున్న తెలిసినవాళ్లు బంధువులు ఎవరైనా చెడు బుద్ధితో శరీరాన్ని తాకుతున్నట్లు గ్రహించిన వెంటనే తల్లిదండ్రులకు లేదా గురువులకు తెలియజేయాలి, ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి అని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాలు అతిపెద్ద సమస్యగా ఉన్నాయని వీటిపై విద్యార్థులు ఫ్రంట్ వారియర్స్ లాగా పనిచేసే పెద్దలకు అవగాహన కల్పించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వాటికి ప్రభావితం కావొద్దు అని ఇంటర్నెట్ నుంచి జ్ఞాన సముపార్జనకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో నడిగూడెం ఎస్ ఐ అజయ్ కుమార్ నడిగూడెం పీ ఎస్ సిబ్బంది, కర్విరాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కమిటీ



**యాదగిరిగుట్ట, అక్టోబర్15, ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. యాదగిరిగుట్టలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతనకమిటీ ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా యూనియన్ నూతన అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి,గౌరవ అధ్యక్షులుగా కళ్లెం సంపత్ లతోపాటు గౌరవ సలహాదారులుగా రాఘవుల అశోక్కుమార్, రాగి సహదేవ్, కైరంకొండ నవీన్ కుమార్, రాగి చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు .యూనియన్ ముఖ్య సమన్వయకర్తగా తండ జహంగీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా సిహెచ్ శేఖర్ , ఆకుల గిరిబాబు ఉపాధ్యక్షులుగా పుట్ట హనుమంత్ సోలాపూర్ వెంకటేష్,ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల మచ్చేందర్ సెక్రటరీ జనరల్ గా ఏలూరి విక్రమ్, కోశాధికారులుగా ఆరుట్ల కిషోర్ కుమార్, దంగు నరేందర్,ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులుగా కొల్ల సందీప్ రెడ్డి,బి అమర్నాథ్ ,కార్యవర్గ సభ్యులుగా సుక్కల సంజీవ, శిఖ సాయి కిషోర్,కర్రే గణేష్, మీస వెంకటేష్, ఒరుగంటి శివకుమార్ తదితరులు ఎన్నికయ్యారు.ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని యాదగిరిగుట్ట ప్రింట్మీడియా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని,జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

**కోదాడ టౌన్ ,అక్టోబర్ అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను స్థానిక ఎస్ ఆర్ ఎస్ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పలువులుపూల మాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అబ్దుల్ కలాం భారతదేశాన్ని ప్రముఖ స్థానంలో నిలిపారని శాస్త్ర సాంకేతిక రంగాల్లో అనేక అంశాలలో అబ్దుల్ కలాం అందించిన సేవలు చేస్తారానీయమని అభిప్రాయవ్యక్తం చేశారు. నేటి యువత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని శాస్త్రసాంకేతిక రంగంలో విజయాలు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వడ్డే రమేష్ ,చౌదరి డైరెక్టర్ మనోహర్ రెడ్డి,కరస్పాండెంట్ వేణుగోపాల్, అకాడమిక్ అడ్వైజర్ మైనం రాజయ్య అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై పలు శాఖల అధికారులకు అవగాహన

**రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



సిపిఆర్ పై పలు శాఖల అధికారులకు బుధవారం రాజాపేట లో అవగాహన కార్యక్రమం జరిగింది.రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానిక వైద్యాధికారి మోసెస్ రాజ్ ఆధ్వర్యంలో సిపిఆర్ శిక్షణ అధికారి డాక్టర్ విజయ్ మండలంలోని రెవెన్యూశాఖ, పంచాయతీ రాజ్ శాఖ, విద్యాశాఖ, అంగన్వాడీ, పోలీస్, విద్యుత్ శాఖ,ఆరోగ్య శాఖ అన్ని శాఖ లవారికి కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) పై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ లో డాక్టర్ చందన, హెచ్. ఈ. ఒ భీకు నాయక్, పి. హెచ్. ఎన్. ప్రేమలత, హెచ్. వీ. విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్ పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన సదస్సు

**తుర్కపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యతపై గ్రామప్రజలకు పోలీసులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట సిఐ మాదాసు శంకర్ గౌడ్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు,బాల్య వివాహాలు,ట్రాఫిక్ నియమాలు వంటి వివిధ ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగము వాటి దుష్ప్రభావాలు గూర్చి వివరించినట్లు తెలిపారు. సైబర్ నేరాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్,పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



*గరిడేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ బండ కవిత కోరారు. బుధవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో ఖరీఫ్ సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యం అమ్మేందుకు రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకొని గిట్టుబాటు ధరను పొందాలని కోరారు. కార్యక్రమంలో పిఏ సిఎస్ చైర్మన్ జె కమల, మండల వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్, ఏ ఈ ఓ మనోజ్ కుమార్, ఆడిటర్ నారాయణస్వామి, రాజు సంగం సెక్రటరీ అందె ఉపేందర్, పి ఎ సి ఎస్ సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి

*నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త*



భారతరత్న, దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94 వ జయంతిని బుధవారం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం నందు అతి సామాన్య కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం బాల్యం నుండే భౌతికశాస్త్రం పట్ల మక్కువతో,అసమాన ప్రతిభా పాటవాలతో చదువుల్లో రాణించి భారత్ గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగారని అన్నారు. భారత రక్షణరంగానికి తదుపరి భారత రాష్ట్రపతిగా ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ పోరీ వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహా రావు నాగమణి అశోక్ భానుమతి జానయ్య ఎన్వి బికోజీ రామ్మూర్తి బాలు ఎం యాదగిరి నగేష్ లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఎంపికైన దేవిశెట్టి హర్షవర్ధన్

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న దేవిశెట్టి హర్షవర్ధన్ భువనగిరిలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్న మెంట్ లో నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈనెల 16వ తేదీ నుంచి 18 వరకు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్న మెంట్ లో పాల్గొని జిల్లా జట్టులో సభ్యుడిగా దేవి శెట్టి విష్ణువర్ధన్ పాల్గొంటారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విష్ణు వర్ధన్ కు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్, అధ్యాప కులు, బంధువులు స్నేహితులు బుధవారం అభినందనలు తెలి పారు.

## ఘనంగా పోషణమాసం కార్యక్రమం

*మర్రిగూడ,15అక్టోబర్,ప్రభాతవార్త:*

మర్రిగూడ రైతువేదికలో ఘనంగా పోషణమాసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సిడిపివో సక్కుబాయి మాట్లాడుతూ పోషకా హారలోపంలేకుండా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించడంకోసం అందరం ముందుండాలని అన్నారు.ప్రతిరోజు భోజనంలో పోషకాహారం కలిగిన పదార్థాలను తీసుకోవాలని,సీజనల్లో దొరికే పండ్లు,కూరగాయలు, ఆకుకూరలను తీసుకోవాలని అన్నారు. ,గర్భిణీ స్త్రీలు ఐరన్‌ఫోలిక్ మాత్రలను రోజూ తీసుకోవాలని,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఆసుప్రతిలో డెలివరీ చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ యశోద,శ్రీలత,ఎంపిడివో మునయ్య,ఎంఈవో శ్రీనివాస్,డిటి నిర్మల,మెడికల్ ఆఫీసర్‌డా.శాలిని,హెల్త్ సూపర్వైజర్ అమృత,ఏఎన్ఎం అరుణ, మండలస్థాయి అంగన్వాడీ టీచర్లు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు సహకరించాలి

*నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త*



గాలికుంటు వ్యాధి నివారణకు ప్రతి ఒక్క రైతు సహకరించాలని నేరేడుచర్ల పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు కే సత్యనారాయణ కోరారు, బుధవారం నేరేడుచర్ల మండలంపెంచికల్ దిన్న గ్రామంలో గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి న సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు గాలికొంటువ్యాధి సోకకుండా కల్పిస్తున్న ఈ టీకాల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు,పశువైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఆవులు, గేదెలు వాటి దూడలకు ఉచితంగా టీకాలు వేశారు. నేడు 44 ఆవులకు,138 గేదెలకు టీకాలు వేశారు, ఈ కార్యక్రమంలో పెంచికల్ దిన్న పశువైద్యాధికారి జై నరేష్,ఎల్ఎస్ఏ హుస్సైన్, దుర్గాభవానిఓఎస్ ఇస్మాయిల్ విజయ్ కుమార్‌గోపాలమిత్రులురామయ్య, సైదులు, భాస్కర్, భుజంగరావు, సాయి కృష్ణ, వంశీ కృష్ణ, స్వప్నరైతు లుపాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం అవార్డు అందుకున్న ప్రవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు



*నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త*

భారత మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94 జయంతి సందర్భంగా లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో బుధవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలోనేరేడుచర్ల పట్టణంలోని ప్రగతి ,అంజలి ,అభ్యాస స్కూల్ కరస్పాండెంట్లు కొప్పుల భాస్కర్ రెడ్డి అలక సైదిరెడ్డి శీలం సీతారాంరెడ్డి లు అబ్దుల్ కలాం అవార్డులను ఎన్ ఎస్ ఏ మెంబర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ సతీష్ రెడ్డి చేతుల మీదుగాఅందుకున్నారు ,అబ్దుల్ కలాం అవార్డులు అందుకున్న పాఠశాలల కరస్పాండెంట్లు కొప్పుల భాస్కర్ రెడ్డి అలక సైదిరెడ్డి శీలం సీతారాంరెడ్డి లను తల్లిదండ్రులు విద్యార్థులు స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారవేత్తలు పాఠశాలల సిబ్బంది తదితరులు అభినందించారు

## బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటూ సిపిఐ ధర్నా

*గరిడేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*



పార్లమెంట్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు వెంటనే చట్టాన్ని చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బిసి హక్కుల సాధన సమితి, సిపిఐ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం గరిడేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట మండల సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42!! రిజర్వేషన్లు ఇచ్చే విధంగా జీవోను తీసుకొచ్చి షెడ్యూల్ ప్రకటించినప్పటికీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆమోదించకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని ఆయన తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు 42!! రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా చట్టం తీసుకొచ్చి బీసీలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కేవలం మతతత్వ రాజకీయాలను అనుసరిస్తూ, అగ్రవర్ణాలకి పెద్దపీట వేస్తూ, బీసీలను విస్మరిస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం బీసీలను కూడా ప్రజాప్రతినిధిగా ఎన్నికై అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలను ఇంకెన్ని సంవత్సరాలు వెనకబడేస్తారని వారిని కూడా రాజకీయంగా ఎదిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం తాసిల్దార్ బండ కవితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ప్రధాని సైదులు, చిక్కుల సైదులు, పోకల ఆంజనేయులు, అంబటి వెంకటరెడ్డి, అంబటి గోవిందరెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, మంగళపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్య గౌడ్ ఆశయ సాధనకు చేయాలి



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 15, ప్రభాత వార్త :*

గౌడ సంఘ నాయకుడు దొంతగాని సోమయ్య గౌడ్ గౌడ సంఘసంక్షేమానికి చేసిన కృషి మరువలేనిదని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణం 19 వార్డ్ కి చెందిన దొంతగాని సోమయ్య దశ దిన కర్మ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గౌడ సంఘ నాయకుల తో కలిసి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. సోమయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమం లో హుజూర్ నగర్ గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్, నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే సైదా, గౌడ సొసైటీ కమిటీ సభ్యులు దొంత గాని వెంకటేష్ ఐల వెంకన్న గౌడ్, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, బత్తిని శ్రీ వాస్, నాగరాజు, గురవయ్య యరగాని నర్సింహా గౌడ్ ఇతర గీత కార్మికులు పాల్గొన్నారు

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



*చింతపల్లి,15అక్టోబర్,ప్రభాతవార్త:*

రైతులు పాడి పశువులకు గాలికుంటువ్యాధి సోకకుండా టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి డా.భాను కిరణ్ తెలిపారు.చింతపల్లి లో బుధ వారం పశువులకు గాలికుంటువ్యాధి నివారణటీకాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15నుండి నవంబర్ 14వరకు పశువులకు ఉచితంగా ఈ టీకాలు వేయడం జరుగుతుందని,పాడి రైతులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు.వ్యాధి సోకిన పశువులనుంచి వైరస్ ప్రబలకుండా పశువుల మందనుంచి దూరం చేయాలని అన్నారు.పశుశాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,ఆరోగ్యకరమైన పశువులకు వ్యాధినివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో పశుగణ సహాయకుడు కె.రాహుల్,గణేష్,రైతులు పాల్గొన్నారు.

## వెల్మకన్నె లో వర్షపు నీటితో రాకపోకలకు అంతరాయం



*గట్టుప్పల్,15అక్టోబర్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలోని కాశివారిగూడెం ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షం కారణంగా నీరు నిలిచి బురదమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత కొన్నిరోజులగా కురుస్తున్న వర్షాలతో రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు సక్రమంగా సాగడంలేదు.పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,వివిధ పనులకు వెళ్లేవారు బురదలో జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపై నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించి,శాశ్వత పరిష్కారంకోసం డ్రైనేజీని ఏర్పాటు చేయాలని,అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం



*వైరా అక్టోబర్ 15 (ప్రభాతవార్త)*

వ్యవసాయ మార్కెట్ కమిటీ. వైరా కార్యాలయం నందు నూతన పాలకవర్గ సమావేశం బోళ్ళ గంగారావు. చైర్మన్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కేంద్రం మార్కెట్ చెక్పోస్ట్ ఆదాయము పెంచుట మార్కెట్ అభివృద్ధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ గురించి మరియు యాడ్ నందు సిసి రోడ్డు గురించి. సభ్యులైన తోటకూర నాగేశ్వరరావు.పొట్టపల్లి గోపి,పునాటి బాబురావు,బానోత్ మురళీకృష్ణ,జాలాది తిరుపతిరావు.కాశీ మల్ల వెంకటేశ్వరావు,షేక్ మోలాలి, రేచర్ల సత్యం,మోతుకూరి వెంకటేశ్వరావు,శ్రీమతి రేచర్ల మల్లేశ్వరి, బొర్రా రాజశేఖర్ మరియు శ్రీమతి కరుణ శ్రీ వ్యవసాయ అధికారి వైరా మార్కెట్ కమిటీ కార్యదర్శి సహాయ కార్యదర్శి సూపర్వైజర్ .జె.ఎం.ఎస్ .మరియు సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

## గంజాయి ని స్వాధీనం చేసుకున్న కామేపల్లి పోలీసులు ఇరువురు అరెస్ట్

*కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాత వార్త:*

కామేపల్లి మండలంలో ఇరువురు వ్యక్తులు నుండి ఒక కేజీ 485 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి.శ్రీకాంత్ బుధవారం విలేకరు లకు తెలిపారు.ఆయన తెలిపి న వివరాలు ఇలా ఉన్నాయి. ముచ్చర్ల క్రాస్ రోడ్ వద్ద మంగ ళవారం రాత్రి ఎస్సై తన సిబ్బం దితో వాహనాలు తనిఖీ చేస్తుం డగా ఇద్దరు వ్యక్తులు పోలీసు లను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టు కుని వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో గంజాయి ఒక కేజీ 485 గ్రాములు లభించిందని దాని విలువ రూ.74,250 లు ఉంటుందని వారి వద్ద పల్సర్ వాహనం,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వారు మండలం లోని జాస్తిపల్లి గ్రామానికి చెందిన పల్లపు వేణు,ముచ్చర్ల గ్రామానికి చెందిన షేక్ యాసిన్ గా గుర్తించి వారిని పోలీస్ స్టేష న్ కు తరలించినట్లు వివరించా రు.వీరు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అభి అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసుకొని వస్తున్నారని వివరించారు. కారేపల్లి రూరల్ సిఐ బి. తిరుపతిరెడ్డి సూచన మేరకు వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు ఖమ్మం తరలించినట్లు తెలి పారు.అభి అనే వ్యక్తి పరారీ లో ఉన్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## రైతులు పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించాలి



*కామేపల్లి,అక్టోబర్ 15 ప్రభాత వార్త:*

కామేపల్లి మండలం లోని రైతులు తమ పశువుల కు వెంటనే గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాల ని మండల పశు వైద్య అధికారి డాక్టర్ జి.నాగులు కోరారు.జా తీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం నుండి నెల రోజులు పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. తొలి రోజు మండలంలోని గోపాలపురం,రామకృష్ణాపురం గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులకు తరచుగా వచ్చే వివిధ రకాల వ్యాధులకు పశు వైద్యశాలలో డాక్టర్ ని సంప్ర దించి వైద్యం చేయించుకోవాల ని కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎన్. రాంబాబు, శిరీష, వంశీ, ధర్మ, జానీ, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై పలు శాఖల అధికారులకు అవగాహన



*రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

సిపిఆర్ పై పలు శాఖల అధికారులకు బుధవారం రాజాపేట లో అవగాహన కార్యక్రమం జరిగింది.రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానిక వైద్యాధికారి మోసెస్ రాజ్ ఆధ్వర్యంలో సిపిఆర్ శిక్షణ అధికారి డాక్టర్ విజయ్ మండలంలోని రెవెన్యూశాఖ, పంచాయతీ రాజ్ శాఖ, విద్యాశాఖ, అంగన్వాడీ, పోలీస్, విద్యుత్ శాఖ,ఆరోగ్య శాఖ అన్ని శాఖ లవారికి కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) పై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ లో డాక్టర్ చందన, హెచ్. ఈ. ఒ భీకు నాయక్, పి. హెచ్. ఎన్. ప్రేమలత, హెచ్. వీ. విజయలక్ష్మి ్ర, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఏకగ్రీవంగా ఎన్నిక



*నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త*

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నేరేడుచర్ల యూనిట్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే జానిమియా, దున్న శ్యామ్ ఆధ్వర్యంలోఎన్నిక నిర్వహించారు అధ్యక్షులుగా జి.రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా బి.సురేందర్ రెడ్డి, కోశాధికారిగా మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా చందు నాయక్, చంద్రమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అన్వేష్, జాయింట్ కార్యదర్శిగా కే.గోపి, జయమ్మ, పబ్లిసిటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఈసి మెంబర్లుగా విజయ, వెంకటేశం, పి.గోపిలనుఎన్నుకున్నారు .ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోటు వెంకటేశ్వర్ రావు, మదిపడగా సైదులు, శ్రవణ్ కుమార్, వెంకటయ్య, అల్లి సతీష్, నరేష్ నాయక్, డి.బాలు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## భర్త ఇంటి ముందు భార్య నిరసన

*వైరా అక్టోబర్ 15 (ప్రభాతవార్త)*

వైరా మండలం తాటిపూడి గ్రామం లో భర్త ఇంటి ఎదుట భార్య నిరసన చేపట్టింది. వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన బండారుపల్లి



సురేష్ అనే యువకుడు ప్రేమించి వివాహం చేసుకుని మోసం చేశాడని భార్య రమణ ఆందోళన చేపట్టింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించటంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించి భర్త పై వైరా పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. బాధితురాలు రమణ మాట్లాడుతూ సురేష్ అనే వ్యక్తి గత ఆరు సంవత్సరాలుగా తనను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని రెండు సంవత్సరాల క్రితం దేవాలయంలో పెళ్లి చేసుకొని తనను మానసికంగా వేధిస్తున్నాడని పెళ్లి చేసుకున్న తర్వాత తన ఇంటికి తీసుకు వెళ్తానని చెప్పి తీసుకు వెళ్లకుండా తల్లాడ మండలం నారాయణపురం గ్రామం ఎరుకల కాలనీ లో తన ఇంట్లోనే ఉంచి వారానికి ఒకసారి వచ్చి వెళుతుంటాడని, వచ్చినప్పుడు కూడా తాగి వచ్చి ఇష్టం వచ్చినట్టు అసభ్యకరమైన పదజాలంతో దుసిస్తూ కొడుతుండేవాడని ఆవేదన వ్యక్తం చేసింది.

## పోషకాల తో కూడిన ఆహారం తీసుకోవాలి

ఐసిడిఎస్ సిడిపిఓ స్వరాజ్యం

**రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

పోషణ విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆలేరు ఐసిడిఎస్ సిడిపిఓ స్వరాజ్యం అన్నారు.బుధవారం పోషణ మాసంలో భాగంగా రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఐసిడిఎస్ అధికారిని రెక్కల స్వరాజ్యం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలతో కూడినటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని, గర్భిణీ,బాలింతలు ఎక్కువ ఆహారాన్ని పోషక విలువలు కలిగినటువంటి సమతులఆహారాన్ని తీసుకోవాలన్నారు.ఐసిడిఎస్ అధికారిని సిడిపిఓ రెక్కల స్వరాజ్యం తల్లులకు పలుఅంశాలను వివరించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. సామూహిక శ్రీమంతాలు,అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమణకుమారి, జంగమ్మ, జ్యోతి, నజుమున్నిస, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకట నరసమ్మ,ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు,తల్లులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం చూడాలి...




*ఆలేరు, అక్టోబర్ 15,ప్రభాతవా*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం చూడాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును గవర్నర్ ఆమోదం తెలపకుండా, రాష్ట్ర పతికి పంపడం,రాష్ట్ర పతి దగ్గర పెండింగ్ లో ఉండడం,పార్లమెంట్ లో ఆమోదం తెలిపి రాజ్యాంగం లో 9 వ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది అని అన్నారు, కేంద్ర బిజెపి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అఖిల పక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్ లు అమలు అయ్యేటట్లు పోరాటం చేయాలాని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్,మండల కమిటీ సభ్యులు సంఘీ రాజు, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

*. రాజాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*





పోషణ విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆలేరు ఐసిడిఎస్ సిడిపిఓ స్వరాజ్యం అన్నారు. బుధవారం పోషణ మాసంలో భాగంగా రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఐసిడిఎస్ అధికారిని రెక్కల స్వరాజ్యం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలతో కూడినటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని, గర్భిణీ, బాలింతలు ఎక్కువ ఆహారాన్ని పోషక విలువలు కలిగినటువంటి సమతుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఐసిడిఎస్ అధికారిని సిడిపిఓ రెక్కల స్వరాజ్యం తల్లులకు పలు అంశాలను వివరించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమణకుమారి, జంగమ్మ, జ్యోతి, నజుమున్నిస, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకట నరసమ్మ, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు బాకీపడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

*తిరుమలగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త*

బూటకపు హామీలు, అబద్దపు ప్రచారంతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 22నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు బాకీపడి ఉందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్, మాజీ జడ్పీటిసి దూపటి అంజలి రవీందర్ గౌడ్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలతో ఇటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను వారు పంపిణీ చేసి అమలు కానీ కాంగ్రెస్ హామీల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలుకు నోచుకొని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గద్దె దించేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మహిళలకు ఇస్తామన్న రూ. 2500ల హామీ 22నెలల్లో ప్రతి మహిళకు రూ. 55000లు, దివ్యాంగులకు పెంచుతామన్న పెన్షన్ ప్రతి దివ్యాంగుడికి రూ. 44వేలు, ప్రతి వృద్ధులకు రూ. 44వేల చొప్పున బాకీ ఉన్నారని చెప్పారు. ఈ



కార్యక్రమంలో టిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్ బాబు, రైతు కోఆర్డినేటర్ సంకెపల్లి నర్సోత్తంరెడ్డి, మాజీ వైఎస్ ఎంపిపి సైదులు, మాజీ వైస్ పిఎసిఎస్ చైర్మన్ పానగంటి నర్సింహ్మారెడ్డి, టౌన్ అధ్యక్షులు మోడేపు సురేందర్, పాషా, యాకూబ్ నాయక్, వెంకన్న, మల్లయ్య, బాబు, స్టాలిన్, దయా యాదవ్, దేవా నాయక్, లావుడ్యా బాలాజీ నాయక్, నరేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు!!పాల్గొన్నారు

## నీటి ప్రవాహానికి పిడిఎస్ బియ్యం ట్రాక్టర్ బోల్తా

*తుంగతుర్తి . అక్టోబర్ 15. ప్రభాతవార్త:*



సంగెం గ్రామం నుంచి వెంకపల్లి కి బుధవారం 60 కింటల పిడిఎస్ బియ్యం ట్రాక్టర్లో లోడ్ చేసుకొని వెంకేపల్లి గ్రామంలోని డీలర్ షాపుకు తీసుకు వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది సుమారుగా ఐదు బస్తాలు వాగులో కొట్టుకుపోయినట్టు గ్రామస్తులు ఆరోపించారు ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సంగెం, వెంకేపల్లి గ్రామాల మధ్యలో ఉన్న ప్రధాన రహదారి నుండి అలుగు పోయడంతో నీటి ప్రవాహానికి రోడ్డు తెగిపోయింది. ఆ ధారీ నుంచి వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టడం జరిగింది. హమాలీలకు గాని ట్రాక్టర్ డ్రైవర్ గాని ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామ ప్రజలు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా రెండు గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.

## ప్రతి విద్యార్థికి మంచి ఆశయం లక్ష్యం ఉండాలి

*సూర్యాపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా ఈరోజు సూర్యాపేట పట్టణం నందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ ప్రజాభరోసా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్య అతిథిగా హాజరై శాంతి భద్రతలు, చట్టాలు, మంచి ప్రవర్తన, విద్యార్థి ఉన్నత లక్ష్యాలు, పట్టుదలతో కృషి చేయడం, విజయాలు అమశాల గురించి అవగాహన కలిగించారు.విద్యార్థికి తరగతి గది ఒక ప్రయోగశాల అన్నారు. బాగా చదివి ప్రయోజకులు కావాలి,. ఏ రకంగా నైనా వేధింపులు జరుగుతున్న తెలిసినవాళ్లు బంధువులు ఎవరైనా చెడు బుద్ధితో శరీరాన్ని తాకుతున్నట్లు గ్రహించిన వెంటనే తల్లిదండ్రులకు లేదా గురువులకు తెలియజేయాలి, ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి అని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాలు అతిపెద్ద



సమస్యగా ఉన్నాయని వీటిపై విద్యార్థులు ఫ్రంట్ వారియర్స్ లాగా పనిచేసే పెద్దలకు అవగాహన కల్పించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వాటికి ప్రభావితం కావొద్దు అని ఇంటర్నెట్ నుంచి జ్ఞాన సముపార్జనకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం నందు సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఈ ఎస్సై లు, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ మూడు వసంతాల ఉత్సవం

*సంపూర్ణంఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ చైర్మన్ వెల్లడి*

*అక్టోబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:హనుమకొండ అలంకార్ జంక్షన్ లోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ మూడు వసంతాలు ముగించుకుని నాలుగవ వసంతంలో అడిగి పెట్టిన శుభ సందర్భంలో ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు ఈ వసంతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మూడు వసంతాల ముగించుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.చైర్మన్ మమ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మొయినుద్దీన్ మాట్లాడుతూ. మానవ హక్కులకు ఎక్కడ భంగం కలిగిన అలాంటి సందర్భాల్లో హ్యూమన్ రైట్స్ సభ్యులు న్యాయం జరిగేలా చేయాలని తెలిపారు. మానవ హక్కుల గురించి తెలంగాణ రాష్ట్రంలో పునరుద్ధరించాలని అన్నారు. కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ సంపేట సుధాకర్, జనరల్ సెక్రెటరీ కాసగాని వేణు గౌడ్ , కుమ్మరి సంపత్ కుమార్ ,విక్రమ్ గౌడ్, ప్రెసిడెంట్ విన్నకోట గోవర్ధన్, ఇంచార్జ్ గణిపాక కుమార్, బూర కళ్యాణి, ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమ**

*భువనగిరి రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని, బకాయి ఉన్న మెస్ కాస్మోటీ ఛార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుధవారం జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత హాజరై మాట్లాడుతూ ప్రాథమిక తరగతిలో ఒక్కో విద్యార్థికి ఏటా రూ.28 వేలు ప్రాథమికోన్నత తరగతిలో వసతితో కలిసి రూ.42వేల చొప్పున చెల్లిస్తారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంపిక చేసిన 230 ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య,భోజనం, పుస్తకాలు, బట్టలు, వసతి కల్పిస్తున్నారాని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిధులను చెల్లించవలసి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 180 కోట్లు ప్రైవేటు పాఠశాలలకు బకాయి పడిందని అన్నారు. విద్యార్థి సంఘాలు గత ఏడాది కాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా బకాయిలు చెల్లించకపోవడంతో ఈ పథకంలోని విద్యార్థులకు విద్యతో పాటు భోజనం, వసతి కల్పించలేకపోతున్నామని ప్రైవేటు పాఠశాల



యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తూ అక్టోబర్ 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించేంతవరకు ఎస్సీ ఎస్టీ విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమతించక పోవడంతో పాఠశాలల బయటే పిల్లలు వారి తల్లిదండ్రులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది దళిత,గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై రోడ్డున పడ్డా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత,గిరిజన శాసనసభ్యులు తక్షణం స్పందించి బకాయిలను విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లలో ఇప్పటికీ దుస్తులు పంపిణీ చేయలేదని, గత ఆరు నెలల నుండి కాస్మోడి చార్జీలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తక్షణమే సంక్షేమ హాస్టలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ జగన్, హిందురాణి, పుట్టల ఉదయ్ ,జిల్లా కమిటీ సభ్యులు నేహాల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ సాధనకు వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ జిల్లా కమిటీ నియామకం

*ప్రభాత వార్తా సుబేదారి:*

బుధవారం రోజు హన్మకొండ నయీమ్ నగర్ లో బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్లుగా దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మెలా శోభారాణి, కోఆర్డినేటర్ గా తంగళ్ళపల్లి రమేష్, గాజు యుగేందర్ యాదవ్ లను ఎన్నుకున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రకటించారు.18న రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయండి బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఏర్పడ్డ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నేల 18న నిర్వహించ తలపెట్టిన బీసీ బంద్ ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, బస్సులు, ప్రైవేట్ వెహికిల్స్ బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ లో పాల్గొని బీసీ రిజర్వేషన్ల సాధనకై తమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

*అక్టోబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అందుకే ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ కి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హనుమకొండ రాంనగర్ లోని ఆయన స్వగృహంలో బుధవారం గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీనేత టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ ప్రెసిడెంట్ భూక్య సాంబయ్య నాయక్, 55వ డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలి

*పరకాల అక్టోబర్ 15 (ప్రభాత వార్త)*

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుకుంటున్న విద్యార్థుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించేందుకు 25 సంవత్సరాల క్రితం బెస్ట్ అవైలబుల్ స్కీంను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ప్రస్తుతం స్కీం కింద చదువుకుంటున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన నిధులను మూడేండ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రూ.220 కోట్లు ప్రయివేటు పాఠశాలలకు బకాయి పడిందని అన్నారు. లేకుండా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత, గిరిజన ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు.

## ఎలికట్టె జడ్పీ ఉన్నత పాఠశాల లీడర్‌గా అక్షిత విజయం

చిట్యాల రూరల్, అక్టోబర్ , ప్రభాతవార్త :



చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నాయకుడి (లీడర్) ఎన్నికను ఉపాధ్యాయులు మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల లీడర్ పదవికి ముగ్గురు అభ్యర్థులు కె. అక్షిత, పి. పల్లవి, వి. రాంచరణ్ పోటీ చేశారు. ఈ ఎన్నికలో మొత్తం 54 ఓట్లు పోలవ్వగా, అక్షితకు 27 ఓట్లు, రాంచరణ్‌కు 19 ఓట్లు, పల్లవికి 7 ఓట్లు లభించాయి. దీంతో 27ఓట్లు సాధించిన అక్షితను పాఠశాల లీడర్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు. పాఠశాల విద్యార్థుల్లో ఎన్నికల అవగాహన పెంచేందుకు, ప్రజాస్వామ్య పద్ధతులను పరిచయం చేసేందుకు ఈఎన్నిక నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. విజేత అక్షితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహా, ఉపాధ్యాయులు రాంభూపాల్, పి. వెంకన్న, రామ్మోహన్, డి. వెంకన్న, దుర్గయ్య, విద్యార్థులు అభినందించారు.

## భవాని కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో సతీష్ కు ఘనసన్మానం

చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త



తెలంగాణ కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ నల్గొండ జిల్లా నూతన కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన కంభంపాటి సతీష్ ను చిట్యాల శ్రీ భవాని శాలివాహన సహకార సంఘం అధ్యక్షుడు ఆరూరి సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా సాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడూరి చంద్రం, రాధారపు గిరి, ఖమ్మంపటి మల్లేష్, బొడ్డుపల్లి లింగయ్య, రాధారపు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి

చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మండలంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ



భారతీయ జనతా పార్టీ నాయకులు డిప్యూటీ తాసిల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. పత్తి పంట దిగుబడి కి వచ్చిన సందర్భంగా రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా చూడాలని, తక్షణమే పత్తికొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఎలాంటి షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేసి మద్దతు ధర పొందే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి ద్వారా కోరారు. వినతి పత్రం అందించిన వారిలో భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు పీకే వెంకన్న, మైళ్ళ పరమేష్, వరికుప్పల నరసింహ, గుంటోజు నాగాచారి తదితరులు ఉన్నారు.

## వెలిమినేడులో 70 ఏళ్లుగా ఎస్సీలకు రిజర్వేషన్ లేకపోవడం విచారకరం

చిట్యాల రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో స్వాతంత్రం అనంతరం రిజర్వేషన్లు అమలులోకి వచ్చిన 1956 నుండి ఇప్పటి వరకు (2025) సర్పంచ్ పదవులు ఎప్పుడూ ఓసీ, బీసీ వర్గాలకు మాత్రమే కేటాయించబడ్డాయని, ఎస్సీ సామాజిక వర్గానికి ఒక్కసారి కూడా రిజర్వేషన్ రాకపోవడం పట్ల గ్రామ దళితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని గ్రామస్థుడు ముక్కుడి అంజయ్య పేర్కొన్నారు. గ్రామంలో దాదాపు 700 మంది ఎస్సీ ఓటర్లు ఉన్నప్పటికీ వారికి ఇప్పటి వరకు సర్పంచ్ హక్కు దక్కలేదని, ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని అన్నారు. గత ఆరు నెలలుగా సమాచారం హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా ఎస్సీలకు రిజర్వేషన్ ఎందుకు ఇవ్వలేదో వివరాలు కావాలని జిల్లా కలెక్టర్ ను కోరినప్పటికీ సమాచారం అందలేదని ఆరోపించారు. కలెక్టర్ డిపిఓ, ఎంపీడీఓలకు లేఖలు పంపినా ఇప్పటి వరకు సమాచారం ఇవ్వలేదని వాపోయారు. మండలంలోని చిన్న చిన్న గ్రామాలకు రిజర్వేషన్లు మారినా, వెలిమినేడు గ్రామంలో మాత్రం రిజర్వేషన్ ఎస్సీగా ఎందుకు మారడం లేదని, ఇది అన్యాయం అన్నారు. తక్షణ విచారణ జరిపించి, రాజ్యాంగానుసారం ఎస్సీ వర్గానికి రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని వెలిమినేడు ప్రజల తరపున బుధవారం ఆయన ఒక ప్రకటన ద్వారా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## దుగినెవెల్లి హైస్కూల్లో పౌష్టికాహారంపై బాలికలకు అవగాహన

కట్టంగూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త,




ఎదిగే వయసు పిల్లలకు పౌష్టికాహారం సరిగ్గా లభిస్తేనే వారు ఆరోగ్యవంతులైన పౌరులుగా తయారవుతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్. పద్మావతి అన్నారు. పోషణ మాసంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దుగినవెల్లిలో జరిగిన సమావేశంలో ఈ సందర్భా న్ని పురస్కరించుకొని జరిగిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన బాలికలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు మిట్టపల్లి మురళయ్య, కరుణాదేవి, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, సలీం వెంకటకృష్ణ, లీలావతి, పిఈటి ఐతగోని సైదులుగౌడ్, అంగన్వాడి టీచర్స్ వాణి, ఎం. జ్యోతి, బి.ఉప్పలమ్మ, వి.కలమ్మ ఆయా ఈదమ్మ పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఎస్ ను బ్యాన్ చెయ్యాలి

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 15



యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆనంద్ అజి ఆర్ ఎస్ ఎస్ నాయకుల చేత చాలా సార్లు వేధింపులకు గురై, చివరకు సూసైడ్ చేసుకొని జీవితాన్ని కోల్పోవడంతో ఆ ఘటనను ఖండిస్తూ ఆర్ ఎస్ ఎస్,బీజేపీ ల నిజం బయటపడింది అని, ఈ దేశంలో ఆర్ ఎస్ ఎస్ ను బ్యాన్ చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం నార్కట్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పృధ్వీరాజ్ గారి ఆధ్వర్యంలో ఆర్ ఎస్ ఎస్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్, నార్కట్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింత మనోజ్ కుమార్, నార్కట్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బింగి మహేశ్ యాదవ్,మాదాస్ విజయ్, బోడ సత్యనారాయణ, యుగంధర్,సతీష్,గణేష్, చింత సతీష్,మహేందర్, చెరుకు సాయి గణేష్, మెడబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం ప్రోగ్రాం లో పాల్గొన్న సిడిపిఓ అస్రా అంజుమ్

ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 15



కేతేపల్లి మండలంలో ఈ రోజు పోషణ మాసం ప్రోగ్రామ్ లో భాగంగా చెరుకుపల్లి సెక్టార్ లోనిబీమారం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో సిడిపిఓ ఆశ్ర అంజూమ్ పాల్గొని. బాలికల కు పోషక ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యం గర్భిణీ శ్రీ లకు శ్రీమంతలు, అన్నప్రాసన ప్రోగ్రామ్, సమాతుల ఆహారం, ఐరన్ ఎక్కువ వున్నా ఆకుకూరలు, నువ్వులు, పల్లీలు, బెల్లం ఎక్కువుగా తీసుకోవాలి. వివరించడం జరిగినది. సేఫ్ టచ్ ఆన్ సేఫ్ టచ్ గురించి వివరించడం జరిగినది. పిల్లల కు ఈజీ రైటింగ్ కాంపిటీషన్ పెట్టి బహుమతులు ఇవ్వడం జరిగినది.ఇప్రోగ్రాం కు స్కూల్ హెడ్ మాస్టర్ బిక్ష మ్మయ్య,టీచర్స్,సూపర్వైజర్ ఎం.కళావతి, ఏఎన్ఎం హైమావతి, ఎమ్మెల్యే హెచ్ పి శ్రావణి, అంగన్వాడీ టీచర్స్ అరుణ, బేబీ, కాంతమ్మ, సువార్త, ఆశలు, తదితరులు ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ ని కలిసిన యంగలి గోపి గౌడ్ ...!!

ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 15



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర నూతనంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్ ని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ చైర్మన్ యంగలి గోపి గౌడ్ ఈరోజు డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంలో యంగలి గోపి గౌడ్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రజల శాంతి భద్రతను కాపాడడంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషిని అభినందించారు. నూతన డీజీపీ బి. శివధర్ రెడ్డి తన అనుభవం, దూరదృష్టి, సర్వీసు స్ఫూర్తితో తెలంగాణ పోలీస్ వ్యవస్థను మరింత ప్రజాముఖంగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బోయపల్లి ని పరామర్శించిన రేగట్టే

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 15

పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకొని జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి బుధవారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,తగు జాగ్రత్తలు



తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మాల్గ బాలకృష్ణ,మాజీ సర్పంచ్ బాణాల భాస్కర్ రెడ్డి, నాయకులు గోదాల వెంకట్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డి మృతి పట్ల సంతాపం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 15



మండలంలోని ఎనుగులుదోరి గ్రామానికి చెందిన మద్ది నర్సి రెడ్డి తండ్రి మద్ది లింగారెడ్డి ఇటీవలి అనారోగ్యంతో మరణించినారు. బుధవారం ఆయన దశ దిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, నార్కట్పల్లి ఎంపిటిసి పుల్లంల ముత్తయ్య, ఎనుగులదోరి సర్పంచ్ మహేశ్వరం సతీష్, పన్నాల లచ్చి రెడ్డి,మహేశ్వరం కృష్ణ, పన్నాల కృష్ణారెడ్డి, పాటీ శ్రీను రెడ్డి, గోదల వెంకట్ రెడ్డి, పన్నాల యాదగిరి రెడ్డి, పన్నాల బిక్షం రెడ్డి,సిగ మురళి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుమ్మి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలాం స్ఫూర్తితో విద్యార్థుల్లో నైపుణ్యాల వెలుగు


కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల దినోత్సవం



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 15:** భారత మాజీ రాష్ట్రపతి 'మిస్సైల్ మ్యాన్‌ఖి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కోణం ఫౌండేషన్ 'క్రియాఖి కార్యక్రమంలో భాగంగా నల్గొండ లోని రామగిరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,పద్మనగర్ ఎంకేవీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలాం జీవిత విశేషాలు, ఆయన ఆవిష్కరణలు, యువతకు ఆయన ఇచ్చిన స్ఫూర్తిదాయక సందేశాలపై విద్యార్థులు ప్రసంగించారు. కోణం ఫౌండేషన్ యొక్క 'క్రియ' లో భాగంగా రూపొందించిన యాప్ ద్వారా విద్యార్థులతో మెదడుకు పదును పెట్టే పలు అభ్యసన కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా యాప్ ఉపయోగించి ఇంగ్లీష్ భాషలో పట్టు సాధించడానికి దోహదపడే ఖాళీలను పూరించడం, పదాలను జతపరచడం, చిత్రాన్ని చూసి దాని ఆధారంగా సొంతంగా వాక్యాలు తయారు చేయడం వంటి ఆసక్తికరమైన కృత్యాలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కోణం ఫౌండేషన్ ప్రతినిధులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రఘుపాల్ రెడ్డి, ఉషా, ఉపాధ్యాయులు సుజాత, సఫియా, కోణం ఫౌండేషన్ ప్రతినిధులు శ్వేత, శ్రీవాణి పాల్గొన్నారు.

## జర్పుల శంకర్ నాయక్ కుటుంబానికి అండగా నిలిచిన కిషన్ నాయక్

దేవరకొండ, అక్టోబర్ 15, ప్రభాత వార్త:



దేవరకొండ మండలంలోని జర్పుల తండా గ్రామానికి చెందిన జర్పుల శంకర్ నాయక్ కు బైక్ యాక్సిడెంట్ కావడంతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ బుధవారం అక్కడికి వెళ్లి పరామర్శించారు. శంకర్ నాయక్ కుటుంబానికి పెద్ద దిక్కు కావడంతో వారి ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం కిషన్ నాయక్ రూ. 50000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ శంకర్ నాయక్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# విద్యాలయాల పరిశోధనలే సమాజానికి దిక్సూచి

ఎం జి యు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్.



**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 15** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో 2028లో జరగనున్న మూడవ విడత నాక్ మూల్యాం కనం పై సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు గోపికృష్ణ, ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ సీఈవో మారం గోన రెడ్డిలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ అధ్యాపకులు ప్రతి ఒక్కరూ పరిశోధనపై దృష్టి సారించాలని, విశ్వ విద్యాలయ పరిశోధనలు, సమాజానికి దిక్సూచిలా ముందుకు నడపాలని అన్నారు. ప్రతి అధ్యాపకుడు తనతోపాటు, పరిశోధక విద్యార్థులు మరియు పీజీ విద్యార్థులను సైతం పరిశోధనల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఉన్నత ప్రమాణాల జర్నలలో ప్రచురించిన పరిశోధకులకు ప్రోత్సాహకాలు సైతం ఈ ఏడాది నుంచి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నాక్ మూడో విడత మూల్యాంకనం 2028లో జరగనున్న దృష్ట్యా విశ్వవిద్యాలయం గత పనితీరు, రాబోవు రోజుల్లో వివిధ విభాగాల చొరవ, వారి భాగస్వామ్యం పై చర్చించారు. ఈ విడత నాక్ ఏ గ్రేడ్ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆచార్య గోపికృష్ణ మాట్లాడుతూ నాక్ ఎప్పుడు ఆవిష్కరణలు మరియు ఉన్నత ప్రమాణాలపై సానుకూలత దృష్ట్యా ప్రతి విభాగం తమ పరిధిలో ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలని, పర్యావరణహితమైన పద్ధతులపై మొగ్గు చూపాలని తెలిపారు. అనంతరం గోనా రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో రెండు జాతీయ సెమినార్ల ను ఎంజీయూలో నిర్వహించనున్నట్లు , అదేవిధంగా సామాజిక స్పృహ కలిగి అధ్యాపకులు సామాజిక వేదికలు నిర్వహించే చర్చల్లో, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను ఎల్లవేళలా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఐక్యూసి డైరెక్టర్ డా మిరియాల రమేష్, డీన్లు ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య రేఖ, ఆచార్య అన్నపూర్ణ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ప్రిన్సిపాల్ డా సుధారాణి, డా శ్రీదేవి, డా అరుణప్రియ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 18 న నిర్వహించే బీసీల బంద్ ని విజయవంతం చేయండి ..

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 15 :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు లో స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈ నెల 18 న నిర్వహించే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ ని సకల జనులు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్ అన్నారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఐతగోని జనార్దన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక క్లాక్ టవర్ సెంటర్ లో బంద్ కి సంబంధించిన వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ లకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు. కోర్ట్ లలో క్లియర్ చేసిన తర్వాతనే నిర్వహించాలని, డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ ఇచ్చాక, కుల గణన లెక్క తీసిన తర్వాత మా జనాభా 56 శాతం ఉంటే కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన కూడా కొంత మంది ఓర్వలేక పోతున్నారన్నారు. కేవలం సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు మాకు ఇస్తుంటే ఓర్వకుండా కోర్ట్ లలో కేసులు వేసి మా నోటి కాడి ముద్దను లాగివేస్తున్నారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇస్తే మేమేమైన అడ్డుపడ్డమా అని ప్రశ్నించారు. జీఓ నెంబర్ 9 పై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో మా రిజర్వేషన్ల జోలికి ఎవ్వరు రావొద్దన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఈ నెల 18 న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో అందరూ పాల్గొని, ఈ బంద్ కి విద్య సంస్థలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆర్టీసీ, సకల జనులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తండు సైదులు గౌడ్, వైదుల సత్యనారాయణ, పందుల సైదులు గౌడ్, భోనగిరి దేవేందర్, కట్టెకొల్లు దిపేందర్, బకరం శ్రీనివాస్, దేవయ్య, కర్నాటి యాదగిరి, చీర పంకజ్ యాదవ్, పాల్వాయి రవి,కట్టెల శివ,కొంపల్లి రామన్న గౌడ్ ,చెనగోని నరేష్, వంశీ, నాగరాజు, పాల్గొన్నారు

# బిసి రిజర్వేషన్లను కేంద్రప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలి

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లలను కల్పించాలిబీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలిసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి దేవరకొండ,అక్టోబర్ 15, ప్రభాత వార్త: బిసి రిజర్వేషన్లను కేంద్రప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని, బిసిలకు 42!! రిజర్వేషన్లలను కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ), బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండ పట్టణంలో సిపిఐ కార్యాలయం నుండి ఐబీ, కోర్టు, బస్ స్టాండ్ వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన ర్యాలీ నిర్వహించి బస్ స్టాండ్ ముందు 167 జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన చేయడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి. మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాల పరమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళ నాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.ఈ నిరసన కార్యక్రమానికి సామాజిక కర్త, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి, నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజ నేయులు, సిపిఐ,బిసి హక్కుల సాధన సమితి, బిసి సంఘం నాయకులు పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు,పందుల యాదయ్య,నీలా వెంకటయ్య, మొగిల్లా వెంగలయ్య,లింగంపల్లి అనిత, జనార్దన్ రాజు, వరికుప్పల శ్రీను, రెడ్డి యాదయ్య, కోటేష్, శంసుందర్, కూరెళ్ల కృష్ణమా చారి, గంగిడి రాంరెడ్డి,జక్క మాధవరెడ్డి, జూలూరి జ్యోతిబస్,తోటపల్లి నగేష్, ఎండి మైనొద్దీన్,శ్రీపతి భూపాల్ రెడ్డి,వట్టేపు శివకుమార్, గంగలి పుల్లయ్య,కాటం గోవర్ధన్,మద్ది వెంకటయ్య, జల్లెల్ల లింగామయ్య,ఉడుత జంగయ్య,మావిళ్ల వెంకటయ్య దాసరి మహేష్,తదితరులు ఉన్నారు,